



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 172 | బుధవారం 4 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 172 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 4 WEDNESDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేశ్ దంపతులు



మంగళగిరి: శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన అర్ధాంగి బ్రహ్మణి పాల్గొన్నారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు నిర్వహించిన శ్రీవారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.వార్షిక బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన శ్రీవారి కల్యాణాన్ని పురస్కరించుకుని ఆలయానికి చేరుకున్న లోకేశ్, బ్రహ్మణి దంపతులకు దేవస్థానం అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన స్వామివారి కల్యాణాన్ని వారు భక్తిశ్రద్ధలతో తిలకించారు. కార్యక్రమం ముగిశాక వేద పండితులు మంత్రి దంపతులకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ పవిత్రమైన కల్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో మంగళగిరి క్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ముగిసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ భేటీ.. సుదీర్ఘంగా చర్చలు జరిపిన నేతలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్య ఉండవల్లిలోని సీఎం నివాసంలో సుమారు రెండు గంటల పాటు కీలక భేటీ జరిగింది. మంగళగిరిలో 'ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం' సందర్భంగా జరిగిన అటవీ శాఖ 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవం ముగించుకుని పవన్ నేరుగా సీఎం వద్దకు వెళ్లారు. ఈ సమావేశంలో ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, టీటీడీ వివాదాలపై చర్చ జరిగింది. రాష్ట్రంలో 'జల్ జీవన్ మిషన్' అమలుపై ముఖ్యమంత్రితో పవన్ చర్చించారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి రోజుకు తలసరి 55 లీటర్ల స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని వీరు నిర్ణయించారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని, కేంద్రం నుంచి వచ్చిన నిధులను దారి మళ్ళించిందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈ మిషన్ గడువును 2028 వరకు పొడిగించిన నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశారు. కేవలం నీటి సరఫరానే కాకుండా గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల నిర్మాణం, నిర్వహణపై కూడా దృష్టి సారించాలని నిర్ణయించారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుపై మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు, వైరల్ అవుతున్న వీడియోల అంశం కూడా ఈ భేటీలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు సమాచారం. టీటీడీ పవిత్రతను కాపాడటంతో పాటు, వస్తున్న ఆరోపణల వెనుక ఉన్న రాజకీయ కోణాలను వీరు విశ్లేషించినట్లు తెలుస్తోంది. అలాగే టీటీడీ ప్రసాదాల్లో నాణ్యత, భక్తుల సౌకర్యాలపై కూడా సమీక్షించారు.త్వరలో భర్తీ చేయాల్సిన నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై కూడా ఇరువురు నేతలు ఒక ప్రాథమిక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది.

## నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం కోరుతున్నారు: మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్: తెలంగాణ రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సమర్థులైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం కోరుతున్నారని, ఒకటి లేదా రెండు స్థానాల కేటాయింపుపై రేపు స్పష్టత వస్తుందని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ కేవలం కార్పొరేట్ శక్తులకే పెద్దల సభలో అవకాశం ఇచ్చిందని, తెలంగాణ కోసం పోరాడిన వారిని విస్మరించిందని ఆయన విమర్శించారు. అలాగే, మార్చి నెలలో కార్పొరేషన్ పదవుల భర్తీ ఉంటుందని వెల్లడించారు.మావోయిస్టుల అంశంపై స్పందిస్తూ... దశాబ్దాలుగా సిద్ధాంతం కోసం పనిచేస్తున్న వారి పట్ల తమకు గౌరవం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో చర్చలకు సిద్ధపడి, మావోయిస్టులతో చర్చలకు నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఆపరేషన్ కగార్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని పేర్కొంటూ, లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే సాదరంగా ఆహ్వానిస్తామని స్పష్టం చేశారు.

## ఢిల్లీ కేసులో క్లీన్‌చిట్.. తిరుమల యాత్రకు సిద్ధమైన కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ కేసులో ఊరట లభించిన నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ఈ కేసు నుంచి విముక్తి లభించడంతో స్వామివారికి మొక్కు చెల్లించుకోవాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా కాలినడకన అలిపిరి మెట్ల మార్గం గుండా తిరుమల కొండకు చేరుకోవాలని సంకల్పించారు.ఆమె పర్యటన వివరాలను సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 5వ తేదీన కవిత తిరుపతికి చేరుకుంటారు. అదే రోజు సాయంత్రం అలిపిరి నుంచి కాలినడకన కొండపైకి వెళ్లనున్నారు. రాత్రికి తిరుమలలోనే బస చేసి, ఆ మరుసటి రోజు అంటే 6వ తేదీన ఉదయం శ్రీవారిని దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆమె హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతారు.ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. సీబీఐ సరైన ఆధారాలు సమర్పించలేదని పేర్కొంటూ కవితతో పాటు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా మొత్తం 23 మంది నిందితులను ఈ కేసు నుంచి విముక్తుల్ని చేసింది. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ కేసు పెట్టారని నిందితులు ఆరోపించారు. కాగా, ఈ కేసులో విచారణ ఎదుర్కొన్న కవిత దాదాపు 6 నెలల పాటు తీహార్ జైలులో ఉన్నారు.అయితే, కవిత తిరుమల పర్యటన కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలకే పరిమితం కాదని, దీని వెనుక రాజకీయ ప్రాధాన్యత కూడా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆమె తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న రెండు నెలల్లో కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల్లో చురుగ్గా ఉంటున్న ఆమె, ఈ పర్యటన తర్వాత తన రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేయవచ్చని అంచనా వేస్తున్నారు.


## భారతీయ క్రియేటర్ల శ్రమను దోచుకుంటున్నారు: విజయసాయిరెడ్డి



హైదరాబాద్: సోషల్ మీడియా వేదికలపై రాత్రింబవళ్లు శ్రమించి కంటెంట్‌ను సృష్టిస్తున్న భారతీయ క్రియేటర్లకు దక్కాల్సిన న్యాయమైన వాటా దక్కడం లేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి అంతర్జాతీయ సంస్థలు భారతీయుల ప్రతిభను తక్కువ ధరకు వాడుకుంటూ, ప్రకటనల ద్వారా వచ్చే భారీ ఆదాయాన్ని తమ జేబుల్లో వేసుకుంటున్నాయని మండిపడ్డారు.యూట్యూబ్ వంటి సంస్థలు ప్రకటనల ఆదాయంలో 55 శాతం క్రియేటర్లకు ఇస్తుండగా, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లు క్రియేటర్లకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు. విదేశీ సంస్థలు తమ ధోరణిని మార్చుకోని పక్షంలో, భారతదేశానికే సొంతంగా ఒక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఉండాలని ఆయన ప్రతిపాదించారు. 'భారత్ టాక్సీ' లాంటి స్వదేశీ ప్రత్యామ్నాయాల మాదిరి, ఒక స్వదేశీ సోషల్ మీడియా యాప్ ఉంటే మన దేశ సంపద విదేశాలకు పోకుండా ఉండటమే కాకుండా, క్రియేటర్లకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ సమస్యపై కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని విజయసాయి రెడ్డి కోరారు. గతంలో అశ్వినీ వైష్ణవ్ క్రియేటర్ల పక్షాన మాట్లాడిన విషయాన్ని గుర్తుచేస్తూ, వారి ఆర్థిక భద్రత, హక్కుల కోసం కఠినమైన చట్టబద్ధ నిబంధనలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.భారతీయ క్రియేటర్ల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వ రంగంలో లేదా స్వదేశీ భాగస్వామ్యంతో కొత్త ప్లాట్‌ఫామ్‌లను ప్రోత్సహించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ ఇండియాలో క్రియేటర్లే వెన్నెముక అని, వారి హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని విజయసాయి రెడ్డి స్పష్టం చేశారు.

## హోర్ముజ్ జలసంధిని ఇరాన్ ఎక్కువ రోజులు మూసివేయలేదా... కారణాలివే!

- అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం
- ఇరాన్ మిత్ర దేశం చైనాకు హోర్ముజ్ నుంచి అధిక చమురు సరఫరా
- ఈ కారణంగా ఎక్కువ రోజులు జలసంధిని మూయకపోవచ్చుననే వాదనలు
- అమెరికా, ఐరోపా, ఆసియా, పశ్చిమ దేశాలకు సరఫరా చేసేందుకు ఇతర మార్గాలు



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గల్ఫ్ దేశాలను అంతర్జాతీయ వాణిజ్యంతో అనుసంధానించే హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. ప్రపంచవ్యాప్తంగా అవసరమయ్యే పెట్రోలియం, గ్యాస్ వంటి ఉత్పత్తుల్లో సుమారు 20 శాతానికి పైగా రవాణా హోర్ముజ్ మీదుగా జరుగుతుంది. ఈ జలసంధి నుంచి నౌకలు వస్తే పేల్చివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. ఇప్పటికే ఇక్కడ వేలాది నౌకలు నిలిచిపోయాయి.ఇరాన్‌కు చైనా మిత్రపక్షం. ఈ జలసందిని మూసివేస్తే భారత్, చైనాలపై కూడా ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఈ మార్గం ద్వారా చైనాకు అధిక చమురు సరఫరా అవుతుంది. మిత్రదేశం చైనాపై ప్రభావం పడనున్న నేపథ్యంలో ఈ జలసంధిని ఎక్కువకాలం మూసివేయకపోవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, హోర్ముజ్‌కు వివిధ ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. కానీ ఇవి ఖర్చుతో కూడుకున్నవి కావడం గమనార్హం.అమెరికా ఇతర దేశాల రక్షణతో ముడిచమురు ట్యాంకర్లు హోర్ముజ్ మీదుగా ప్రయాణించే అవకాశం ఉంది. అలాగే గల్ఫ్‌లోని వివిధ దేశాల నుంచి పైప్‌లైన్లు ఉన్నాయి. వీటి ద్వారా పెట్రోలియం సరఫరా చేయడానికి అవకాశం ఉంది. సౌదీ అరేబియాలో తూర్పు నుంచి పశ్చిమం వైపు పెట్రోలైన్ పేరుతో పెద్ద పైపులైన్ ఉంది. ఇది ఎర్రసముద్రంలోని యంబు నౌకాశ్రయం వరకు ఉంటుంది. దీనితో ఐరోపా, అమెరికాలకు చమురు సరఫరా చేయవచ్చు.యూఏఈ రాజధాని అబుదాబి నుంచి ఒమన్‌లోని ఫుజైరా వరకు ఉన్న పైపులైన్ ద్వారా పెట్రోలియంను సరఫరా చేసి అక్కడి నుంచి నౌకాశ్రయాల ద్వారా చమురును ఆసియాలోని ఇతర దేశాలకు ఎగుమతి చేయవచ్చు. ఇరాక్ లోని కిర్కుక్ నగరం నుంచి సీహన్ నగరం వరకు ఉన్న పైపులైన్ ద్వారా టర్కీకి పెట్రోలియం అందుతుంది. టర్కీ నుంచి పశ్చిమ దేశాలకు సరఫరా చేయవచ్చు. అయితే ఈ పైపులైన్‌కు కొన్నిచోట్ల చిన్న చిన్న మరమ్మతులు చేయాలి.

## ఇరాన్‌పై దాడులను మోదీ ఖండించకపోవడం దారుణం: బీవీ రాఘవులు



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ వైఖరి దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని, ముఖ్యంగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండించకపోవడం దారుణమని మండిపడ్డారు. చర్చల పేరుతో అకస్మాత్తుగా దాడులు చేయడం అనైతికమని, ట్రంప్ హయాంలో అమెరికా అనుసరిస్తున్న మొండి వైఖరిని ఆయన తప్పుబట్టారు.నెతన్యాహుతో భేటీల నేపథ్యంలో భారత్ ఈ దాడులకు పరోక్ష మద్దతు ఇస్తున్నట్లు కనిపిస్తోందని రాఘవులు ఆరోపించారు. గల్ఫ్ దేశాల్లోని కోట్లాది మంది భారతీయులు, ముఖ్యంగా తెలుగు వారి భద్రతపై కేంద్రం తక్షణమే కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రష్యా చమురు కొనుగోళ్లు, అమెరికా సుంకాల విషయంలో మోదీ ప్రభుత్వం విదేశీ ఒత్తిళ్లకు తలొగ్గుతోందని విమర్శించారు. వీటికి నిరసనగా మార్చి 24న ఢిల్లీలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు రాఘవులు ప్రకటించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## చెంపదెబ్బ...గోడదెబ్బ !

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళ్లు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.

ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమకి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుంటున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరి ణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.


# నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన: ముత్తుముల క్రిష్ణ కిశోర్

రాయల్ జర్నలిజం (కొమరోలు) మార్చి 3 :ఎన్డీఏ ప్రభుత్వంతోనే విద్యుత్ సమస్యల పరిష్కారం మార్కాపురం జిల్లా కొమరోలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్డీఏ ప్రభుత్వంతోనే విద్యుత్ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని గిద్దలూరు నియోజకవర్గ టిడిపి నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల సమీపంలో నూతనంగా 63 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారం, సాయిబాబా దేవాలయం సమీపంలో 100 కే.వి విద్యుత్ ట్రాన్స్ఫారం లను కొత్తగా ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, మన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యుత్తు సమస్యలకు పరిష్కారం చూపిస్తూ కొత్త లైన్లు, కొత్త సబ్స్టేషన్లను మంజూరు చేశారని అన్నారు. కొమరోలు పట్టణంలో గత ఐదు సంవత్సరాల గత ప్రభుత్వంలో లో వోల్టేజ్ తో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ఎన్డి ఏ ప్రభుత్వంలో ఆ సమస్యను అధిగమించేందుకు కొమరోలు పట్టణంలో అదనంగా నాలుగు ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేశామని అన్నారు. అదేవిధంగా కొమరోలు పట్టణంలో 36 ఇనుప స్తంభాలు ఉన్నాయని వాటిని 15 రోజుల లోపల కొత్తవి మారుస్తారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి,సొసైటీ మాజీ అధ్యక్షుడు పులకుర్తి వెంకటేశ్వర్లు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూమి హక్కు రైతుల భవిష్యత్తుకు పునాది

రాయల్ జర్నలిజం (గిద్దలూరు) మార్చి 3 :"మీ భూమి - మీ హక్కు" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం పొడలకుంటపల్లి గ్రామంలో "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకములను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి హక్కు రైతుల భవిష్యత్తుకు పునాది అని, ప్రభుత్వం ప్రజల ఆస్తి హక్కులను పరిరక్షించేందుకు కట్టుబడి ఉందన్నారు. ప్రతి రైతు తన భూమిపై పూర్తి హక్కుతో సాగు చేసుకునేలా ప్రభుత్వం చట్టబద్ధమైన పత్రాలు అందజేస్తోందని తెలిపారు మన ప్రాంతంలో 70% రైతులు వ్యవసాయం మీద ఆధారపడి జీవనము సాగిస్తున్నారు



అని వెలుగొండ ప్రాజెక్టు ద్వారా 56 నియోజకవర్గలకు నీరు అందించవచ్చు అని హార్టికల్చర్ పెట్టడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందనిత్వరలో వెలుగొండ ప్రాజెక్టు ద్వారా ప్రతీ ఎకరాకు పూర్తి స్థాయిలో నీరు అందించవచ్చు అని తెలిపారు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతించి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బమ్మ, రాజ గోపాల్, గొంటు బ్రాహ్మణంద రెడ్డి, చేరెడ్డి జయరాం రెడ్డి, రామిరెడ్డి, పందనబోయిన రవి , గంటు పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లు శీలం శివారెడ్డి, బోదనబోయిన గోపాల్, కడియం శేషగిరి, దప్పిలి శ్రీనివాస్ రెడ్డి, గూడపురెడ్డి రాఘరమ రెడ్డి స్థానిక నాయకులు, మండల రెవెన్యూ అధికారులు మరియు గ్రామస్తులు తదితరులు పట్టాదారు పాసు పుస్తకం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# '100 రోజుల ప్రత్యేక కార్యాచరణ'- 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

రాయల్ జర్నలిజం (పెద్దరికట్ల) మార్చి 3 : మార్కాపురం జిల్లా పెద్దారికట్ల సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిడి (ణణ) ఎన్. లక్ష్మా నాయక్

- విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన డిప్యూటీ డైరెక్టర్ - ఆహార నాణ్యతపై సంతృప్తి.
-పదో తరగతి విద్యార్థులకు '100 రోజుల ప్రత్యేక కార్యాచరణ' -- 100% ఉత్తీర్ణతే లక్ష్యం.
- వెనుకబడిన విద్యార్థుల కోసం 'రెమెడియల్ టీచింగ్' -- వార్డెన్‌కు కీలక ఆదేశాలు.

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు ' వన్ ఆఫీసర్ - వన్ ఇన్స్టిట్యూట్ ' కార్యక్రమంలో భాగంగా మార్కాపురం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (ణణ) ఎన్. లక్ష్మా నాయక్ మంగళవారం ఉదయం పెద్దారికట్లలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో కల్పిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు మరియు పారిశుధ్యాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

ముఖ్య అంశాలు:

- క్షేత్రస్థాయి పరిశీలన: ఉదయం 7:30 గంటలకే వసతి గృహానికి చేరుకున్న డిడి గారు, విద్యార్థులతో కలిసి కూర్చుని ఇడ్లీ, చట్నీ అల్పాహారాన్ని భుజించారు. ఆహార నాణ్యతను స్వయంగా రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంటగది, స్టోర్ రూమ్ మరియు తాగునీటి వసతులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.
- 100 రోజుల ప్రణాళిక: పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన '100 రోజుల ప్రత్యేక ప్రణాళిక'ను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.
- రెమెడియల్ టీచింగ్: చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి అందరితో సమానంగా ముందుకు తీసుకురావాలని వార్డెన్‌ను ఆదేశించారు.



- నైపుణ్యాభివృద్ధి: విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, కళలు మరియు సమస్య పరిష్కార నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని సూచించారు.
- ఆరోగ్యం - పరిశుభ్రతే ప్రాధాన్యం: వసతి గృహాల్లో ప్రతిరోజూ 'ముస్తాబు' (పరిశుభ్రత) కార్యక్రమం నిర్వహించాలని, విద్యార్థుల సంక్షేమం మరియు మెనూ అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పెద్దారికట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ( శ్రీనివాసరావు మరియు వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థిని వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 03: అనారోగ్యంతో ఉన్న విద్యార్థిని కి మెరుగైన వైద్యం చేయించుకొవడం కోసంఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించామని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ అన్నారు.బాపట్ల పట్టణంలోని స్థానంవారివీధిలో నివాసం ఉంటున్న టి. శ్రీనివాసరావు కుమార్తె సూర్యలంక రహదారిలోని సరస్వతి మెమోరియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ అనారోగ్యంతో ఉండడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్యం కోసం మంగళవారం కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బత్తుల సురేష్ మాట్లాడుతూ చదువుకోవాలి అనే పట్టుదలతో చదువులు తల్లిగా మంచిగా చదువుకుంటూ అనారోగ్య బారిన పడిందని, వైద్యం చేయిస్తున్నప్పటికీ తగ్గకపోవ డంతో ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతూ పరీక్షలు రాస్తుందని, అనారోగ్యంతో ఉన్నప్పటికీ పరీక్షా కేంద్రానికి వెళ్లి పరీక్ష రాస్తుందన్నారు. విద్యార్థి తండ్రి వైద్య ఖర్చుల కోసం ఆర్గనైజేషన్ ద్వారా సహాయం చేయాలని గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావును కోరడంతో సభ్యుల సహకారంతో విద్యార్థినీకి తమ వంతు సహాయాన్ని అందించామని చెప్పారు. మరికొందరు దాతలు ముందుకు వచ్చి విద్యార్థినికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు భీమా కోటేశ్వరరావు, బుర్ల సురేష్, ఓటికుండల లక్ష్మణ రావు, విన్నకోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి అంకమ్మ రావు, పెద్దమల్లు శ్రీకాంత్, పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం




రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 03:
మండలంలోని పందిళ్ళపల్లి మెయిన్ సెంటర్ వద్ద జనసేన పార్టీ యువ నాయకుడు, రాష్ట్ర బీసీ యువజన నాయకుడు వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఉద్యమి సభ్యత్వం తీసుకోవడంలో పందిళ్ళపల్లి ప్రజానికం విరివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వేటపాలెం మండలాధ్యక్షులు డాక్టర్ ఉగ్గిరాల మార్కండేయులు, జనసేన పార్టీ యువ నాయకులు పసుపులేటి సాయి, ఐటి కోఆర్డినేటర్ భూపతి మనోజ్, ప్రకాశం జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు కర్ణ కిరణ్ తేజ్, యువ నాయకులు గంటా తేజ, నంద, మైనారిటీ నాయకులు షేక్ భాష, చిన్ని, సాయి, కేటీఆర్, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటిన సెయింట్ ఆన్స్ జట్లు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 03:
ఒంగోలు రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఆప్ ఇనిస్టిట్యూషన్స్ నిర్వహించిన జాతీయ స్థాయి యూత్ పెస్టివల్ పోటీలలో స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి మెన్స్ వాలీబాల్ జట్టు, మహిళల కబాడి జట్టు సత్తా చాటి విన్నర్స్‌గా గెలుపొందినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ యస్. లక్ష్మణరావు తెలిపారు. కాలేజీలో మంగళవారం జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. జగదీష్ బాబు మాట్లాడుతూ రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఆప్ ఇనిస్టిట్యూషన్స్, ఒంగోలుచే నిర్వహించబడిన జాతీయ స్థాయి యూత్ పెస్టివల్ రైజ్ ఫ్యూజన్ 2026 లో మెన్స్ వాలీబాల్ పోటీలలో విన్నర్స్‌గా, మహిళలల కబాడి జట్టు విన్నర్స్‌గా గెలుపొందినట్లు తెలిపారు. వాశ్రీవవబాల్ పోటీలలో 26 జట్లు పాల్గొనగా ఫైనల్స్‌లో ఆంధ్ర కేసరి యూనివర్సిటి జట్టుతో పోటి పడి గెలిచినట్లు తెలిపారు. ఈ జట్టులో ఆర్.రమణ, జి.వి.ఆర్. తేజా రెడ్డి, కె. ఆంద్రూస్, జి. మైకేల్, కె. డాని, కె. సాయి కుమార్, యం రెంవంత్ వెంకట మణి కుమార్‌ల జట్టు పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. మహిళలలో కబాడి పోటీలలో 18 జట్లు పాల్గొనగా ఫైనల్స్‌లో రైజ్ ఇంజినీరింగ్ కళాశాల జట్టుతో పోటీపడి ఫైనల్స్‌లో విన్నర్స్‌గా నిలచినట్లు జూతీఅన్సిపాల్ తెలిపారు. వి. మానస, కె. అనిత, బి. ప్రవల్లిక, బి, శృతి పావని, పి. హరిణి, టి.శ్రీవిద్య, డి. రమ్య, యం.శ్రావణి, యం. సోనాలి, జి.శ్రీపూజిత, యం.అనిత, సి.సంజనల జట్టు పాల్గొన్నట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భఎగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి, డా।। సి. సుబ్బారావు, డైరక్టర్ ( అక్రిడిటేషన్స్) , వనమా దొర నాగ సాయినాద్, డైరక్టర్ (అడ్మినిస్ట్రేషన్) వివిధ విభాగాధిపతులు, విద్యార్ధులు అభినందనలు తెలియజేశారు.

# లబ్ధిదారులకు వీలైనంత తొందరగా ఇళ్ల నిర్మాణాలు



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 3 : ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో పేదల గృహ నిర్మాణాలకు నిర్దేశించిన లే అవుట్స్ లో అర్హులైన లబ్దిదారులకు వీలైనంత తొందరగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు లతో కలసి మున్సిపల్, రెవెన్యు అధికారులతో సమావేశమై ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేదలకు ఇళ్ళ నిర్మాణాలు చేపట్టాలన్న లక్ష్యంతో ఒంగోలు నగర కార్పోరేషన్ పరిధిలో అగ్రహారం, యరజర్ల వద్ద లే అవుట్స్ ను వేయడం జరిగిందని, ఈ రెండు లే అవుట్స్ లో అర్హులైన లబ్దిదారులకు వీలైనంత తొందరగా ఇళ్ళ నిర్మాణాలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఒంగోలు నగరంలో నిరుపయోగంగా, ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పిపిపి పద్దతిలో నగర కార్పోరేషన్ కు ఆదాయం వచ్చేలా షాప్స్, మాల్స్ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర రావు, ఒంగోలు తహసిల్దార్ మధుసూదన్ రావు, రిజిస్ట్రేషన్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

## మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాల గురించి రూపొందించిన అవగాహన పోస్టర్లను ఆటోలలో అతికించిన జిల్లా పోలీసులు
## అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న చీరాల డిఎస్పి ఎండి.మోయిన్



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 03:
మాదకద్రవ్యాల మహమ్మారిని జిల్లా నుండి పూర్తిగా తుడిచిపెట్టే లక్ష్యంతో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం చీరాల పట్టణంలోని స్థానిక సెయింట్ మార్క్స్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో చీరాల డిఎస్పి ఎండి.మోయిన్ ఆధ్వర్యంలో నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆటో డ్రైవర్లకు డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించి, సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక పోస్టర్స్ ఆటోలకు అతికించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సాధారణంగా పాఠశాలలు, కళాశాలలు, జనసమ్మర్థం గల ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటామన్నారు. అయితే, సామాన్య ప్రజలలో సైతం ఈ అంశంపై పూర్తి అవగాహన పెంపొందించేందుకు ఈసారి ఆటోలను ప్రచార వాహనాలుగా ఎంచుకున్నామన్నారు. ఆటోలలో నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు కాబట్టి, ఆటో లోపల, బయట అతికించిన పోస్టర్ల ద్వారా ప్రయాణికులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి సమాచారం సులభంగా చేరువవుతుందన్నారు. ఈ వినూత్న మార్గం ద్వారా ప్రతి ఒక్కరూ డ్రగ్స్ లేని సమాజం కోసం ఆలోచిస్తారనే సదుద్దేశంతో ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. ఆటో డ్రైవర్లు నిత్యం ప్రజల మధ్య ఉంటూ పట్టణంలోని మారుమూల ప్రాంతాలకు కూడా వెళ్తుంటారు కాబట్టి వారు సమాజ రక్షణలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఎక్కడైనా గంజాయి సేవించినా లేదా విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ లు 1972, 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా ఎస్పీ అనేక వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని, వీటికి ప్రజల నుండి కూడా పూర్తి సహకారం లభిస్తే ఆశించిన లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి ఎండి.మోయిన్, చీరాల 1టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్.సుబ్బారావు, స్టేషన్ ఎస్.ఐ రాజ్యలక్ష్మి, సిబ్బంది, ఈగల్ టీమ్, పట్టణంలోని ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టియు ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్ శ్రీదేవికి సన్మానం



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 03:
రాష్ట్రోపాధ్యాయ సంఘం చీరాల డివిజన్ ఆధ్వర్యంలో ఇటీవల రిటైర్డ్ అయిన హిందీ టీచర్ ఏ. శ్రీదేవిని చీరాలలోని ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసులో సోమవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనియన్‌కు ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు బాపట్ల జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్, జిల్లా ఆర్థిక కార్యదర్శి పివి. నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, చీరాల ఎస్టియు ప్రతినిధులు ప్రభాకర్ రావు, యేసురత్నం, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, కట్టా సుబ్బారావు, వరవారెడ్డి, రాజ్ కుమార్, జీవీ సుబ్బారెడ్డి, సిహెచ్. వెంకటేశ్వర్లు, ముత్యాల ప్రసాద్, ఉపాధ్యాయులు కే. హైమావతి, పివి. సుజాత, రమణ రావు, శివ వరప్రసాద్, ఆదిశేషు, నారపరెడ్డి, శ్రీదేవి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# 2027 జనాభా లెక్కల సేకరణను నూరు శాతం విజయవంతం చేయాలి

భీమవరంమార్చి 3 : 2027 జనాభా లెక్కల సేకరణలో విధివిధానాలపై అధికారులు సంపూర్ణ అవగాహనతో పని చేసి కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారుకలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మంగళవారం ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తహసిల్దారు లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారుల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల సేకరణ దేశంలో 16వది కాగా, స్వాతంత్ర్యం అనంతరం 8వ జనగణన అని తెలిపారు. ఎన్నికల నిర్వహణ మాదిరిగానే జనాభా లెక్కల సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వాలు భవిష్యత్తులో అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు బడ్జెట్ కేటాయింపులు ఈ గణాంకాలపై ఆధారపడి ఉంటాయని తెలిపారు. అందువల్ల గణాంకాల సేకరణలో ఎటువంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు.జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని ఆమె వివరించారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్ఓ), రెండవ దశలో జనగణన నిర్వహించబడుతుందని చెప్పారు. మొదటి దశలో భాగంగా గృహ గణన నమోదు ప్రక్రియ మే 1 నుండి మే 30 వరకు జరుగుతుందని తెలిపారు. గుర్తించిన ప్రతి గృహానికి ప్రత్యేక నంబర్ కేటాయించి, ఆ గృహంలో నివసించే సభ్యుల వివరాలు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. గృహ గణనలో భాగంగా గృహ మౌలిక సదుపాయాలు, గృహోపక రణాలు, ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు, గోడలు, ఫ్లోరింగ్, త్రాగునీటి వినియోగం, మరుగుదొడ్ల వాడకం తదితర మొత్తం 34 అంశాలపై వివరాలు సేకరించబడతాయని తెలిపారు. ఈ ప్రక్రియను మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఏప్రిల్ 16 నుండి 30 వరకు హెచ్ఎల్ఓ మొబైల్ యాప్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పిం చినట్లు పేర్కొన్నారు. అధికారులు నేటి నుండి మూడు రోజులపాటు జరిగే శిక్షణా కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరై గృహ గణన విధి విధానాలపై పూర్తి అవగాహన పొందాలని కలెక్టర్ సూచిం చారు. ఎన్యు మరేటర్లు బాధ్యతాయుతంగా ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్, హైదరాబాద్ నుండి విచ్చేసిన సెన్సస్ ఆపరేషన్స్ జాయింట్ డైరెక్టర్ జీ.వి.చంద్రకళ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గృహ గణన నమోదు ప్రక్రియను సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జాయి ంట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్వో బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధి కారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, స్టాటిస్టికల్ అధికారులు మరియు సెన్సస్ ఆపరేషన్స్ బృంద సభ్యులు చంద్రకళ, సోనీ యాదవ్, తరుణ్, దేవేంద్ర నాయక్, భాగ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికార వారోత్సవాల సందర్భంగా మెగా రక్తదానం

- స్వయంగా రక్తదానం చేసిన చీరాల డిఎస్పి ఎండి.మోయిన్
- ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక యువత, ఆటో డ్రైవర్లు
- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపులో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 03: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సాధికారత వారోత్సవాలను జిల్లా పోలీస్ యంత్రాంగం అత్యంత ఘనంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు మంగళవారం చీరాల పట్టణంలోని స్థానిక సెయింట్ మార్క్స్ కమ్యూనిటీ హాల్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని, మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో మహిళలకు, రోగులకు రక్తం అందుబాటులో ఉండాలనే మానవీయ దృక్పథంతో ఈ కార్యక్రమాలను చేపట్టారు. దానితోపాటు చీరాల పట్టణంలోని ఎస్.సి హాస్టల్ విద్యార్థినులు, మహిళా పోలీస్ సిబ్బందికి మెడికల్ క్యాంప్ లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ స్వయంగా పాల్గొని రక్తదానం చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. డీఎస్పీతో పాటు చీరాల వన్ టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక యువత, ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున స్పందించి రక్తదానం చేశారు. సుమారు 50 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం విశేషం.రక్తదాన శిబిరం నిర్వహించడమే కాకుండా, స్వయంగా రక్తదానం చేసిన డీఎస్పీని, ఇతర పోలీస్ అధికారులను, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన యువతను, ఆటో డ్రైవర్లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యం, రక్షణ విషయంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఎస్పీ తెలిపారు. ఏవైనా అత్యవసర ఆపరేషన్లు, మహిళలకు కాన్పు సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందన్నారు. మన దేశంలో అవసరానికి సరిపడా రక్త నిల్వలు లేవని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. రక్తం దానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల 1టౌన్ సిఐ ఎస్.సుబ్బారావు, ఎస్.ఐ రాజ్యలక్ష్మి, వెంకటేశ్వరరెడ్డి, ట్రాఫిక్ ఎస్.ఐ పవన్ కుమార్, శక్తి టీమ్ సభ్యులు సుబ్బారావు, వైద్యులు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## 27 మంది లబ్ధిదారులకు రూ. 15,69,538/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ: బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు




రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 03:
ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 27 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన రూ. 15,69,538/- విలువ గల చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి లబ్ధిదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు అన్నారు. ఆసుపత్రి ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ నిధులు మంజూరు చేయడం జరుగుతోంది అని తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల కష్టాలను ఆలకించి, తక్షణమే స్పందిస్తున్నారని, అందుకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే నిదర్శనమని పేర్కొన్నారు. ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానూ, ప్రభుత్వం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# బాపట్ల ఎస్పీపై అగ్రకుల దురహంకార చర్యలను ఖండించిన బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 03:
గత కొద్ది రోజుల నుండి బాపట్ల జిల్లాలో జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బి.ఉమామహేశ్వర్ పై అనుచిత వ్యాఖ్యలు, అసత్య ప్రచారాలు చేస్తున్న చుండూరు మండల టీడీపీ నాయకుడు బాలకోటిరెడ్డి చర్యలను బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు తీవ్రంగా ఖండించారు. చీరాలలోని అంబేద్కర్ భవన్ నందు నాయకులు మంగళవారం సమావేశమైనారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య మాదిగ మాట్లాడుతూ ఒక ఉన్నత పదవిలో ఉండి రాజ్యాంగబద్ధంగా చట్టాన్ని అమలు చేస్తున్న ఎస్పీపై వ్యక్తిగతంగా కక్ష పెంచుకొని ఎన్నో కుట్రలకు పాల్పడటం సమంజసం కాదని, బాలకోటి రెడ్డి అనే ఒక రౌడీషీటర్ మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తూ సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతూ తనపై చర్యలకు ఉపక్రమించిన ఎస్పీపై దొడ్డి దారిలో కుట్రలు, కుతంత్రాలు చేస్తూ అసత్యాలను సమాజంలో ప్రచారం చేస్తున్నాడని, తన కుట్రపూరిత చర్యలను మానుకోకపోతే ఉద్యమాల జిల్లాగా పేరున్న బాపట్ల జిల్లాలో ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని చెప్పడం జరిగింది. బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ వెనుకబడిన జాతిలో పుట్టి కష్టపడి విద్యను అభ్యసించి, ఉన్నత విలువలు కలిగిన ఐపీఎస్ ఉద్యోగం సాధించి, తద్వారా సమాజానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నాడని అట్టి వ్యక్తిని అకారణంగా అధికార మదంతో దూషించడం సరైన పద్ధతి కాదని బాలకోటిరెడ్డి తన వైఖరి మార్చుకొని ఎస్పీ పట్ల ఇకనైనా కుట్రపూరిత విద్వేష చర్యలను ఆపివేయాలని, లేనిచో కారంచేడు ఉద్యమం పుట్టిన ఈ జిల్లాలో చుండూరు ఉద్యమం వరకు ఎన్నో ఉద్యమాలు చేసిన అనుభవం కలిగిన ఉద్యమానుభవంతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని బాలకోటి రెడ్డినీ బయటకు లాగి చట్టపరంగా శిక్షించే వరకు నిద్రపోమని హెచ్చరించడం జరిగింది. ప్రజా సంఘాల నాయకుడు దుడ్డు విజయ సుందర్ చెబుతూ కేవలం ఎస్పీ దళిత సమాజానికి చెందిన వ్యక్తి కావడం వల్లే అగ్రకుల అహంకారంతో దూషణలు ద్వేషాలుతో ఇటువంటి చర్యలకు బాలకోటిరెడ్డి పాల్పడుతున్నాడని తన శైలి ఇకనైనా మార్చుకోవాలని లేనిచో బాపట్ల జిల్లాలో ఉన్న దళిత గిరిజన ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజాసంఘాలన్నింటినీ కలుపుకొని ఉద్యమానికి ఉపక్రమించాల్సి వస్తుందని ,దళిత ఉన్నతాధికారుల జోలికొస్తే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో పిడతల అభిషేక్, చుండూరు రాజా, సాయి పాల్గొన్నారు.

# సముద్రపు మొక్కల పెంపకంపై మత్స్యకార మహిళలకు అవగాహన



రాయల్ జర్నలిజం(చీరాల), మార్చి 03:
సీఎస్ఐఆర్--సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, సేర్ప్--డిఆర్డిఏ సంయుక్త ఆధ్వర్యంలో సముద్రపు మొక్కల పెంపకంపై మండలంలోని ఓడరేవు, కొత్త ఓడరేవు ప్రాంతాలకు చెందిన మత్స్యకార మహిళలకు మంగళవారం విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఎస్ఐఆర్ శాస్త్రవేత్త లక్కాకుల సతీష్, ఎకో వేవ్ ఓశానిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి కొమ్మిరెడ్డి మాధవి వెంకటేశ్వర రెడ్డి హాజరై సముద్రపు మొక్కల పెంపకం ఆవశ్యకతను మత్స్యకార మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త లక్కాకుల సతీష్ మాట్లాడుతూ సముద్రపు మొక్కల పెంపకంకు కొత్త వాడరేవు సముద్ర ప్రాంతం అణువుగా ఉన్నందున సముద్రపు మొక్కల పెంపకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ సముద్రపు మొక్కల పెంపకం మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయని, దేశీయ--అంతర్జాతీయ మార్కెట్‌లో సముద్రపు మొక్కలకు ఉన్న డిమాండ్ తదితర అంశాలను వివరించారు. అలానే ఈ సముద్రపు మొక్కలను ఔషధ పరిశ్రమలు, ఆహార ఉత్పత్తులు, సౌందర్య సాధనాలు, బయో ఎరువులు, పశువుల ఆహారం వంటి అనేక రంగాల్లో సముద్రపు మొక్కల వినియోగం పెరుగుతుందని ఆయన తెలిపారు. సముద్ర తీర ప్రాంతాల్లో నివసించే మత్స్యకార కుటుంబాలకు ఇది స్థిరమైన అదనపు ఆదాయ వనరుగా మారుతుందని ఆయన అన్నారు. ఎకో వేవ్ ఓసినిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి కొమ్మిరెడ్డి మాధవి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎకో వేవ్ ఓసినిక్ సంస్థ చిన్నగంజాం మండలం ఏటిమొగ గ్రామంలో ఏడాది క్రితం మూడు టన్నులతో పెంపకం ప్రారంభించి నేడు 55 టన్నుల సముద్రం మొక్కల ఉత్పత్తి చేయడం జరిగిందని అన్నారు. సముద్రపు మొక్కలు జాతీయ అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఒక కిలో సముద్రపు మొక్కలు రూపాయలు 40 నుండి రూపాయలు 50 వరకు ఉందని ఆయన తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో కొత్త ఓడరేవు ప్రాంతంలో కూడా ఈ సముద్రపు మొక్కలు పెంపకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సముద్రపు మొక్కల పెంపకం మత్స్యకార మహిళలు ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సముద్రపు మొక్కలు, విత్తనాల ఎంపిక, తాడు పద్ధతి ద్వారా పెంపకం విధానం, సంరక్షణ చర్యలు, కోత సమయం, నిల్వ విధానాలు, మార్కెటింగ్ సదుపాయాలు వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమోతో సహా అవగాహన కల్పించారు. పలువురు అధికారులు మాట్లాడుతూ మహిళలు సమూహాలుగా ఏర్పడి సాగు చేపట్టినట్లయితే ప్రభుత్వ పథకాల ద్వారా సబ్సిడీలు, సాంకేతిక సహాయం పొందవచ్చని అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేర్ప్ డిఆర్డిఏ పిడి సింగయ్య, డిస్టిక్ మేనేజర్ రవీంద్రబాబు, బాపట్ల ఏపిఎం సురేష్ బాబు, చీరాల మండల ఏపిఎం మధు, సివిడ్ ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి, ఫిషరీస్ ఎడి కృష్ణకిషోర్, ఎఫ్డిఓ రవీంద్ర, సాగర మిత్ర సిబ్బంది, మత్స్యకార మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 03: బాపట్ల మండలం జిళ్ళెళ్ళమూడి గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం, అత్యాధునిక భద్రతా ప్రమాణాలు, రాజముద్ర తో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ప్రతి రైతుకు తన భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారిక ముద్రతో కూడిన ఈ పాస్ పుస్తకాలు అత్యంత ప్రామాణికమైనవని, వీటి ద్వారా రైతులకు బ్యాంక్ రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు పొందడం సులభతరమవుతుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో సేవలందించాలని అధికారులను ఆదేశించారు. గతంలో భూ రికార్డుల విషయంలో రైతులు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రీ-సర్వేను పూర్తి చేసిందని ఆయన తెలిపారు. రాజముద్రతో కూడిన ఈ - పాస్ పుస్తకాలు రైతులకు పూర్తిస్థాయి భద్రతను ఇస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో జరిగిన ఈ సర్వే వల్ల సరిహద్దు వివాదాలకు తావుండదని, రైతులు కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే తమ సంకల్పమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రెవెన్యూ యంత్రాంగం నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి, క్షేత్రస్థాయిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. దశాబ్దాల కాలంగా తమ భూములకు సంబంధించి ఎదురుచూస్తున్న స్పష్టత ఇప్పుడు లభించిందని జిళ్ళెళ్ళమూడి గ్రామ రైతులు ఆనందం వ్యక్తం చేశారు. తమ గ్రామానికి స్వయంగా వచ్చి పాస్ పుస్తకాలు అందజేసిన ఎమ్మెల్యేకి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ గ్లోరియా , తాహసిల్దార్ సలీమా, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గండికోట పోతురాజు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, స్థానిక రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లోని ఆసియన్ పెయింట్స్ గోదాం వద్ద డ్రైవర్లు 15 రోజులుగా ధర్నా కొనసాగిస్తున్న విషయం గమనార్హం




కరీంనగర్ జిలాదుర్గం జగదీష్ మార్చ్ 3
డ్రైవర్ల ప్రధాన డిమాండ్లు:లోడింగ్ --అన్‌లోడింగ్‌కు అమాలి కూలి చెల్లించాలిడ్రైవర్లకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలిస్పష్టమైన ట్రాన్స్‌పోర్ట్ అగ్రిమెంట్ ఇవ్వాలిడ్రైవర్లు తమ సమస్యలను యాజమాన్యానికి ఎన్నిసార్లు తెలియజేసినా, ఇప్పటివరకు సరైన స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులుగా శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ యాజమాన్యం కనికరించకపోవడం పట్ల డ్రైవర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.డ్రైవర్లు చెబుతున్నదేమిటంటే---తమకు న్యాయమైన వేతనాలు, భద్రతా హామీలు ఇవ్వాలని, ట్రాన్స్‌పోర్ట్ ఒప్పందాన్ని స్పష్టంగా అమలు చేయాలని కోరుతున్నారు.ఈ సమస్యపై కార్మిక శాఖ అధికారులు, జిల్లా పరిపాలన మధ్యవర్తిత్వం చేసి త్వరితగతిన పరిష్కారం చూపించాలని డ్రైవర్లు కోరుతున్నారు. ఇట్టి కార్మికుల సమ్మెకు మద్దతుగా సంఘమిత్ర యూనియన్ టాటా మ్యాజిక్ సంఘం మద్దతు తెలిపింది మద్దతులో సంఘానికి సంబంధించిన 35 మంది సభ్యులు పాల్గొన్నారు సంఘమిత్ర యూనియన్ లీడర్ అయినటువంటి శ్రీనివాస్ గంజి మాట్లాడుతూ కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చినా తోటి కార్మికులు మద్దతు తెలుపుతూ సమస్య పరిష్కారాన్ని పరిష్కరించుకునే విధంగా పోరాడాలని సంఘాలు కలిసి ఉంటేనే ఐక్యమత్యంగా ఏది చేసినా విజయం సాధిస్తామని తెలిపారు

# కంటైనర్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు, 10 మందికి గాయాలు



తెలంగాణలో మరో రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం ఉదయం జరిగిన ఈ ఘటనలో పది మంది ప్రయాణికులు గాయపడ్డారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం జాతీయ రహదారిపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని నిడదవోలు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు రహదారిపై ఆగి ఉన్న కంటైనర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావంతో బస్సు ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది.ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 36 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఒక్కసారిగా జరిగిన ఢీకొట్టు కారణంగా పలువురు ప్రయాణికులు సీట్ల నుంచి ముందుకు పడిపోయి గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.ప్రాథమిక సమాచారం ప్రకారం, జాతీయ రహదారిపై ఆగి ఉన్న కంటైనర్‌కు సరైన హెచ్చరిక సూచనలు లేకపోవడం, అలాగే డ్రైవర్ అప్రమత్తత లోపం ఈ ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. రహదారులపై నిర్లక్ష్యంగా వాహనాలు నిలిపివేయడం, అధిక వేగం, అలసటతో డ్రైవింగ్ వంటి అంశాలు తరచుగా ఇలాంటి ప్రమాదాలకు దారి తీస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో రాష్ట్రంలో వరుస రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రయాణికుల భద్రతపై ఆర్టీసీ యాజమాన్యం మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జాతీయ రహదారులపై ట్రాఫిక్ నియంత్రణ, హెచ్చరిక బోర్డులు, రాత్రి వేళల్లో ప్రతిఫలించే సూచనలు తప్పనిసరి చేయాలని కోరుతున్నారు.ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పాముకు తీసుకుని ఆస్పత్రికి వెళ్లిన యువకుడు..



నెల్లూరు : జిల్లా కోవూరు ప్రభుత్వ ఆస్పత్రిలో విచిత్రమైన ఘటన జరిగింది. భగత్ సింగ్ కాలనీకి చెందిన వలీ అనే వ్యక్తిని పాము కాటు వేసింది. ఆయన తనను కాటేసిన పామును చంపి పాముతో సహా కోవూరు ఆస్పత్రికి వచ్చాడు. పామును తీసుకుని ఆస్పత్రికి రావడంతో డాక్టర్లు, సిబ్బంది, రోగులు భయపడ్డారు. ఆ తర్వాత అసలు విషయం తెలిసి డాక్టర్లు అతడికి ట్రీట్మెంట్ చేశారు.ఓ యువకుడు పామును తీసుకుని నేరుగా ఆస్పత్రికి వచ్చాడు.. ఏం జరిగిందని ఆరా తీస్తే అసలు సంగతి చెప్పాడు. నెల్లూరు జిల్లా కోవూరులో జరిగిన ఘటన వైరల్ అయ్యింది. నెల్లూరు శివారు భగత్ సింగ్ కాలనీకి చెందిన వలీ అనే యువకుడు సోమవారం మధ్యాహ్నం భోజనం చేయడానికి హోటల్‌కు వెళ్లాడు. అక్కడ యువకుడు భోజనం చేస్తున్న సమయంలో రక్తపింజరి కాటు వేసింది. ఆ యువకుడు వెంటనే అప్రమత్తం అయ్యాడు.. ఆ పామును చంపేసి.. దానిని తీసుకుని కోవూరు సీహెచ్‌సీకి వెళ్లాడు.యువకుడు పాముతో సహా రావడంతో ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది, రోగులు భయపడ్డారు. ఆస్పత్రిలో వైద్య సిబ్బంది వెంటనే అతడికి చికిత్స అందించారు. ముందస్తు జాగ్రత్తగా యువకుడ్ని మెరుగైన వైద్యం కోసం నెల్లూరు పంపించారు. తనను ఏ పాము కరిచిందో డాక్టర్లకు కూడా క్లారిటీ ఉండాలనే ఉద్దేశంతోనే ఇలా చంపిన పామును ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. కొందరు యువకుడు పామును తీసుకుని ఆస్పత్రికి వెళుతుండగా మొబైల్‌లో వీడియో రికార్డ్ చేశారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అయ్యింది.మరోవైపు నెల్లూరు జిల్లా కావలి మండలంలోని బుడమగుంట దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ వెంటనే గమనించిన స్థానికులు గాయపడిన వారిని 108 వాహనంలో కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడి డాక్టర్ల సూచనలతో వారిద్దరిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని జలదంకి మండలం అన్నవరం గ్రామానికి చెందిన దంపతులుగా గుర్తించారు. వారిద్దరిని పొట్లూరి చిన్న హజరత్తయ్య, ఆయన భార్య సుశీలమ్మగా గుర్తించారు. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జు కాగా.. ఈ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పరారయ్యాడు. ఈ రోడ్డు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# పంచాయితీలకు మంచి రోజులు.. డబ్బుల బాధలు తప్పినట్టే.. ప్రభుత్వం కీలక నిర్ణయం..

అమరావతి : గ్రామ పంచాయితీల ఆర్థిక ఇబ్బందులను దూరం చేసేలా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ , బీపీఎస్ పథకాల ద్వారా వచ్చే ఆదాయంలో గ్రామ పంచాయితీలకు వాటా ఇవ్వాలని నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు 50 శాతం,, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం, ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగానికి 20 శాతం నిధులు చొప్పున కేటాయించాలని నిర్ణయించింది. ఈ కొత్త విధానంతో గ్రామ పంచాయితీలకు నిధుల కొరత తగ్గుతుందని అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు మంచి రోజులు రానున్నాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ పంచాయితీలతో పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ పంచాయితీలకు ఆర్థిక ప్రోత్సాహం అందించేందుకు గానూ ఈ నిర్ణయం తీసుకుంది. కొత్త విధానం కింద గ్రామ పంచాయతీలు తమ పరిధిలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాల కింద సమీకరించిన ఆదాయంలో సగం వాటాను పొందుతాయి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు 30 శాతం ఆదాయాన్ని కేటాయిస్తారు. మిగిలిన 20 శాతం రాష్ట్ర పట్టణ ప్రణాళిక విభాగానికి వెళ్తుంది. చాలా వరకూ గ్రామ పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో.. ఈ విధానం ప్రకారం వాటికి కావాల్సిన నిధులు అందజేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.స్థానిక సంస్థల సాధికారత విషయంలో ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఈ నిర్ణయం తెలియజేస్తోందని ఏపీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ వెల్లడించారు. ఈ విధానం ప్రకారం క్రమబద్ధీకరణ పథకాల ద్వారా సమీకరించిన నిధులను తిరిగి అదే ప్రాంత అభివృద్ధి కోసం పెట్టుబడి పెట్టనున్నట్లు వివరించారు. గ్రామ పంచాయతీలకు సగం ఆదాయం కేటాయించడం ద్వారా, ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు.అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి కనీస అవసరాలైన పనులకు కూడా నిధులు లేక పంచాయితీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. అనేక గ్రామ పంచాయతీలు సాధారణ పారిశుధ్య పనులను కూడా చేపట్టలేకపోతున్నాయి. ఎక్కువగా ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లపై ఆధారపడతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ా=ూా, దీూా ఆదాయాలు స్థిరంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. గ్రామ పంచాయతీలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెప్తున్నారు. సుదీర్ఘ చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. రెగ్యులరైజేషన్ పథకాల ద్వారా సేకరించిన నిధులను స్థానికంగానే ఖర్చు చేయనున్న నేపథ్యంలో ఎక్కువ మంది తమ ఆస్తుల రెగ్యులరైజేషన్ కోసం ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు. ఈ నిర్ణయం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయవాడలో ట్రాఫిక్ కష్టాలకు చెక్..

**కొత్తగా 7 కి.మీ ఎలివేటెడ్ బ్రిడ్జి, రూ.668 కోట్లతో ప్లాన్**



హైదరాబాద్: విజయవాడలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువయ్యాయి. ముఖ్యంగా నేషనల్ హైవే 16 విజయవాడ నగరం మధ్యలో నుంచి వెళుతుండటంతో ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. అందుకే గతంలో మహానాడు జంక్షన్ నిడమానూరు మధ్య ఎలివేటెడ్ వంతెనను ప్లాన్ చేశారు. కానీ ఆ తర్వాత ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ఇప్పుడు మళ్లీ ఆ ప్రాజెక్ట్ అంశంపై తెరపైకి వచ్చింది.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ఎంత ముఖ్యమో, పొరుగున ఉన్న విజయవాడ నగరం కూడా చాలా ముఖ్యమైన ప్రాంతం. గన్నవరం ఎయిర్‌పోర్ట్, నేషనల్ హైవే 16 కనెక్టివిటీకి విజయవాడ కీలకంగా ఉంది. అమరావతిని రాజధానిగా ప్రకటించిన తర్వాత ఏపీ ప్రభుత్వం కొన్ని కార్యాలయాలను విజయవాడలో ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి విజయవాడకు వచ్చే జనాల సంఖ్య పెరిగింది.. ఈ ప్రభావం నగరంలో ట్రాఫిక్‌పై కూడా పడింది. కొంతకాలంగా విజయవాడలో వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అందుకే నగరానికి బైపాస్‌లతో పాటుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును కూడా కనెక్ట్ చేస్తున్నారు.విజయవాడలో ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు మహానాడు-నిడమానూరు ఎలివేటెడ్ బ్రిడ్జి (కారిడార్)ని తెరపైకి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టు కోసం గతంలో ప్రతిపాదనలు తీసుకురాగా.. ఆ తర్వాత పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మరోసారి మహానాడు-నిడమానూరు ఎలివేటెడ్ బ్రిడ్జి ప్రతిపాదనపై కదలిక వచ్చింది. చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16 విజయవాడ నగరం మీదుగా వెళుతోంది. ఈ జాతీయ రహదారిలో విజయవాడ మహానాడు కూడలి నుంచి నిడమానూరు రైల్వే వంతెన అవతలి వరకు ఈ ఎలివేటెడ్ బ్రిడ్జిని నిర్మించాలని ప్లాన్ చేశారు. గతంలో ఎన్‌హెచ్ఏఐ (జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ) ఈ ప్రాజెక్టును రూ.668 కోట్లతో ప్రాథమికంగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.ఈ ఎలివేటెడ్ వంతెన ప్రాజెక్టు పట్టాలెక్కుతుందనుకుంటున్న సమయంలో కొన్ని కారణాలతో ఎన్‌హెచ్ఏఐ అధికారులు పక్కన పెట్టారు. తాజాగా ఏపీ ప్రభుత్వం ఈ మహానాడు-నిడమానూరు ఎలివేటెడ్ బ్రిడ్జి ప్రాజెక్టును తెరపైకి తెచ్చింది. ఈ బ్రిడ్జి విజయవాడలో చాలా కీలకమంటూ.. ఆవశ్యకతను ఎన్‌హెచ్ఏఐ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించింది. ఈ వంతెనను వన్‌టైమ్ ఇంప్రూవ్‌మెంట్ కింద నిర్మించాలని రిక్వెస్ట్ చేయనుంది. చెన్నై-కోల్‌కతా నేషనల్ హైవే 16 విజయవాడ మధ్యలో నుంచి వెళుతుండటంతో ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు.ఈ పరిస్థితిని గమనించిన ఏపీ ప్రభుత్వం మహానాడు కూడలి నుంచి నిడమానూరు రైల్వే వంతెన అవతలి వరకు బ్రిడ్జిని నిర్మించాలని కోరనుంది. మొత్తం 7 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ వంతెనను గతంలో ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుకు ఎన్‌హెచ్ఏఐ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో డీపీఆర్‌ను కూడా సిద్ధం చేయించారు. మరి ఏపీ ప్రభుత్వం రిక్వెస్ట్‌పై ఎన్‌హెచ్ఏఐ ఎలా స్పందిస్తుందన్నది చూడాలి.. ఒకవేళ ఓకే చెబితే పాత డీపీఆర్ వైపు మొగ్గు చూపుతారా.. కొత్తగా మళ్లీ డీపీఆర్ సిద్ధం చేస్తారా అన్నది చూడాలి. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం విజయవాడలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా కొత్తగా ఎలివేటెడ్ వంతెనను మరోసారి తెరపైకి తీసుకొచ్చింది.

## దుర్గమ్మ భక్తులకు అలర్ట్.. గిరి ప్రదక్షిణ రద్దు



అమరావతి :విజయవాడకు వెళ్లే భక్తులకు ముఖ్యగమనిక. చంద్రగ్రహణం కారణంగా దుర్గ గుడి దేవస్థానం అధికారులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చంద్రగ్రహణం నేపథ్యంలో ప్రధాన ఆలయం, ఉపాలయాలు కవాట బంధనం చేయనున్నారు. చంద్రగ్రహణం పూర్తైన తర్వాత ఆలయ తలుపులు తెరవనున్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గిరి ప్రదక్షిణ కార్యక్రమం కూడా రద్దు చేసినట్లు దుర్గ గుడి దేవస్థానం అధికారులు తెలిపారు.విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ దర్శనం కోసం వెళ్లే భక్తులకు ముఖ్య గమనిక. మార్చి మూడో తేదీ చంద్రగ్రహణం నేపథ్యంలో విజయవాడ దుర్గ గుడి అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. చంద్రగ్రహణం సందర్భంగా దేవస్థానం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మార్చి మూడో తేదీ మంగళవారం ఉదయం పది గంటలకు కనకదుర్గమ్మ ప్రధాన ఆలయం సహా ఉపాలయాల కవాట బంధనం చేయనున్నారు. చంద్రగ్రహణం నేపథ్యంలో పౌర్ణమి రోజున నిర్వహించే ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ రద్దు చేసినట్లు దుర్గ గుడి దేవస్థానం అధికారులు ప్రకటించారు. చండీ హోమం, శాంతి కళ్యాణం, పంచ హారతులు, పల్లకీ సేవ సహా ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు దుర్గ గుడి దేవస్థానం ప్రకటించింది.అనంతరం మార్చి నాలుగో తేదీ తెల్లవారుజామున మూడు గంటలకు దుర్గమ్మ ప్రధాన ఆలయం, ఉపాలయాల కవాట ఉద్ఘాటన చేయనున్నారు. అనంతరం సుప్రభాతం, స్నపనాభిషేకం నిర్వహిస్తారు. ఆ తర్వాత అర్చన, మహానివేదన, హారతి కార్యక్రమాలు ఉండనున్నాయి. బుధవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి భక్తులను అమ్మవారి సర్వదర్శనం కోసం అనుమతిస్తారు. నవగ్రహ శాంతి హోమం, వస్త్రం సేవ, ఖడ్గమాలార్చన, గణపతి హోమం రద్దు చేశారు. అలాగే బుధవారం ఉదయం ఏడున్నర గంటలకు నిర్వహించే ఆర్జిత సేవలను గంట ఆలస్యంగా నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించుకోవాలని దుర్గ గుడి దేవస్థానం విజ్ఞప్తి చేసింది.అలాగే చంద్రగ్రహణం మధ్యాహ్నం మూడు గంటల 20 నిమిషాలకు ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటల 48 నిమిషాలకు విడుస్తుంది. మొత్తం 3 గంటల 28 నిమిషాల పాటు గ్రహణ కాలం కొనసాగనుంది. చంద్రగ్రహణం నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలను మూసివేయనున్నారు.తిరుమల శ్రీవారి ఆలయం తలుపులు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి ఏడున్నర గంటల వరకూ మూసివేయనున్నారు. చంద్రగ్రహణం పూర్తైన తర్వాత ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు, స్లాటెడ్ సర్వదర్శనాలను టీటీడీ రద్దు చేసింది. టీటీడీ స్థానిక ఆలయాలు కూడా మంగళవారం మూసివేయనున్నారు.

## ఆంజనేయస్వామి గర్భగుడి నేలమట్టం..



హైదరాబాద్:ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించి ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కసాపురం ఆంజనేయస్వామి ఆలయం గర్భగుడిని కూల్చివేశారంటూ నెట్టింట వీడియో వైరల్ చేస్తున్నారు. అయితే కసాపురం ఆలయంలో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే కొన్ని నిర్మాణాలను తొలగించినట్లు తెలుస్తోంది.ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో నిత్యం అనేక వార్తలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతుంటాయి. అందులో కొన్ని వాస్తవాలైతే.. మరికొన్ని అబద్ధాలు, ఇంకొన్ని తప్పుదోవ పట్టించే కథనాలు కూడా ఉంటాయి. ఈ క్రమంలోనే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రముఖ ఆలయం కసాపురం ఆంజనేయస్వామి గర్భగుడిని కూల్చివేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు వైరల్ అవుతున్నాయి. "కసాపురం ఆంజనేయ స్వామి వారి గర్భ గుడిని నెలమట్టం చేశారు.. సనాతన పరిరక్షణ అంటే పురాతన దేవాలయాలను కూల్చాడమా" అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతోంది.కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో పునర్నిర్మాణం పనులు జరుగుతున్నాయి. కొంతమంది దాతలు ఆలయ అభివృద్ధికి కోసం రూ. కోట్లలో విరాళాలు ఇచ్చారు. దీంతో ఆలయంలో పునరి?న్రార్మాణ పనులు చేపడుతున్నారు. రాయచూర్‌కు చెందిన రాజేంద్రరెడ్డి అనే వ్యక్తి కసాపురం దేవాలయ పునఃనిర్మాణానికి భారీ విరాళం ఇచ్చారు. గర్భగుడి, విమానగోపురం, అర్ధమండపం, ఆలయ శిఖరాన్ని రూ.5 కోట్ల సొంత ఖర్చుతో తయారు చేయిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన అంజనీ ప్రసాద్ అనే వ్యక్తి నాలుగు కోట్ల రూపాయల సొంత డబ్బులతో దేవస్థానం మహామండపం నిర్మాణ పనులు చేయిస్తున్నారు.ఈ క్రమంలోనే బాలాలయ ప్రతిష్టాపన తర్వాత మూలవిరాట్ మినహా మిగిలిన ప్రాకారం తొలగించనున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలం అంటే.. జూన్ నెలలో నూతన దేవాలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఉండనుంది. అలాగే దక్షిణ రాజగోపురం ముందు భక్తులు కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయనున్నారు.భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా లడ్డూ తయారీ, ప్రసాదాల కౌంటర్ల గదులు, వసతి గదులు నిర్మించనున్నారు. మొత్తంగా కసాపురం ఆలయం రూపురేఖలు మార్చేలా అధికారులు పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఆలయంలోని కొన్ని నిర్మాణాలను తొలగించినట్లు తెలిసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై కసాపురం ఆంజనేయ స్వామి దేవస్థానం అధికారులు స్పందించి క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

## జడ్చర్ల ప్రభుత ఆస్పత్రిలో హృదయ విదారక ఘటన.. మార్చురీలో మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్క

హైదరాబాద్: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత ఆస్పత్రిలో హృదయ విదారక ఘటన జరిగింది. మార్చురీలో ఉన్న మృతదేహాన్ని వీధి కుక్క పీక్కుతిన్న ఘటన కలకలం రేపింది. ఓ వ్యక్తి చెరువులో పడి చనిపోయాడు.. అతడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం మార్చురీకి తరలించారు. అయితే అక్కడ మృతదేహాన్ని ఓ కుక్క పీక్కుతినింది. వెంటనే కొందరు గమనించి కుక్కను తరిమేశారు. ఈ సీన్ మొత్తాన్ని వీడియో తీయగా వైరల్ అయ్యింది.మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం జరిగింది. మార్చురీలో చనిపోయిన శవాన్ని వీధి కుక్క పీక్కు తింటున్న ఘటన కలకలం రేపింది. జడ్చర్ల మండలంలోని నాగసాలకు చెందిన భీమేశ్వర్ అనే లారీ డ్రైవర్ శనివారం ఇంటి నుంచి బహిర్భూమికి బయటకు వెళ్లాడు. కుటుంబసభ్యులు డ్యూటీకి వెళ్లాడని భావించారు.. అయితే భీమేశ్వర్ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు కంగారుపడ్డారు. అతడి కోసం వెతికినా ఆచూకీ దొరకలేదు.. అయితే చివరికి సోమవారం స్థానికంగా ఉన్న చెరువులో మృతదేహం కనిపించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో డెడ్‌బాడీని నేలపైనే ఉంచారు. అయితే ఓ వీది కుక్క లోపలకి చొరబడింది.. భీమేశ్వర్ శవాన్ని పీక్కుతింటూ కనిపించింది. కుక్క పీక్కుతింటున్న సమయంలో ఎవరో వీడియో తీయడంతో వైరల్ అయ్యింది. అయితే పోస్ట్‌మార్టమ్ కోసం సిబ్బంది లోపలికి వెళుతున్న సమయంలో కుక్క కూడా వెళ్లిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ అంటున్నారు. వెంటనే గమనించి సిబ్బంది కుక్కను తరిమేసినట్లు చెప్పుకొచ్చారు. మార్చురీ దగ్గర సెక్యూరిటీ గార్డు విధుల్లో ఉంటారని.. మార్చురీ గది తాళం చెడిపోయిందని.. దాన్ని బాగు చేయించేందుకు బయటకు వెళ్లాడన్నారు. అదే సమయంలో వీధి కుక్క లోపలికి వెళ్లిందని చెప్పుకొచ్చారు. అయితే ఈ ఘటనపై భీమేశ్వర్ కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కూడా స్పందించారు. మార్చురీలో మృతదేహాన్ని వీధి కుక్క పీక్కుతిన్న ఘటన బాధాకరమన్నారు. ఈ ఘటనను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

## క్యూలైన్‌లో భక్తుల గొడవ.. సంయమనం పాటించాలని టీటీడీ విజ్ఞప్తి




అమరావతి :తిరుమల క్యూలైన్‌లో భక్తుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. కృష్ణతేజ అతిథి గృహం సమీపంలోన క్యూలైన్‌లో భక్తుల మధ్య కొట్లాట జరిగింది. ఇద్దరు భక్తులు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనపై టీటీడీ స్పందించింది. భక్తులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసింది. ఇద్దరు భక్తులు ఘర్షణ పడ్డారని.. టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు జోక్యం చేసుకుని గొడవను సద్దుమణిగేలా చేశారని టీటీడీ పేర్కొంది. భక్తులు ఓపికతో వ్యవహరించి శ్రీవారిని దర్శించుకోవాలని సూచించింది.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఈ క్రమంలోనే క్యూలైన్‌లోని భక్తుల మధ్య ఘర్షణ తలెత్తింది. పరస్పరం దాడి చేసుకునేవరకూ వెళ్లింది. కృష్ణతేజ అతిథి గృహం క్యూలైన్‌లో ఇద్దరు భక్తుల మధ్య కొట్లాట జరిగింది. ఓ భక్తుడు కోపంలో బెల్టుతీసి మరొకరిపై దాడి చేయటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అయితే టీటీడీ సిబ్బంది అప్రమత్తమై సర్దిచెప్పటంతో ఈ గొడవ సద్దుమణిగింది. అయితే గొడవకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఈ ఘటనపై స్పందించింది. క్యూలైన్లలోని భక్తులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది." తిరుమల ఔటర్ రింగ్ రోడ్డులో కృష్ణతేజ అతిథి భవనం సమీపంలో ఉన్న క్యూలైన్లలో ఇద్దరు భక్తులు సోమవారం ఘర్షణ పడ్డారు. అయితే అక్కడే విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది, శ్రీవారి సేవకులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఇద్దరి మధ్య ఘర్షణను నిలువరించారు. శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులు ఈ విధంగా ఘర్షణకు దిగడం సమంజసం కాదు. ఓర్పు, సహనంతో వ్యవహరిస్తూ తోటి భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలి. క్యూలైన్ నియమాలను తప్పనిసరిగా పాటించి శ్రీవారిని దర్శించుకోవాల్సిందిగా తిరుమల తిరుపతి దేవస్థానం విజ్ఞప్తి చేస్తోంది." అంటూ టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది.మరోవైపు తిరుమల శ్రీవారి ఆలయంలో తెప్పోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు వార్షిక తెప్పోత్సవాలు నిర్వహించారు. సోమవారంతో ఈ ఉత్సవాలు ముగిశాయి. తెప్పోత్సవాలలో భాగంగా చివరి రోజైన సోమవారం శ్రీదేవీ, భూదేవీసమేత మలయప్పస్వామి తెప్పపై విహరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ పుష్కరిణిలో ఏడు చుట్లు విహరించి భక్తులకు కనువిందు చేశారు.వేదపండితుల వేదపారాయణం, మంగళవాయిద్యాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సంకీర్తనల మధ్య శ్రీవారి తెప్పోత్సవం ఘనంగా జరిగింది. ఈ తెప్పోత్సవంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Resurgent fundamentalism in Bangladesh

Fundamentalist groups in Bangladesh are positioning to enter Parliament through street mobilisation and polarising rhetoric — posing serious threat to the country's minority rights and secular governanceMilitant fundamentalist Islamist parties and organisations are growing and becoming more strident in Bangladesh under the interim Government headed by Chief Advisor Muhammad Yunus. They hold processions, demonstrations and mega rallies.The Hefazat-e-Islam Bangladesh's massive gathering in Dhaka on May 3, 2025, is an example. They are gearing up to contest the country's 13th general elections which seem likely to be held in February. According to a report by Salman Tareque Sakil published in the Dhaka Tribune on June 25, 2025, under the heading "Five religious parties on path to electoral compromise," the Islami Andolan Bangladesh (IAB), Khilafat Majlish (KM), Bangladesh Khilafat Majlish (BKM), Jamiat Ulama-e-Islam (JUeI) and Nezam-e-Islam (NI), have formed a liaison committee to push unity among themselves in the context of the forthcoming elections. What form electoral cooperation among the five will take — whether the Bangladesh Jamaat-e-Islami (Jamaat) will be a part of it — remains undecided. The JUeI's secretary general, Maulana Manjurul Islam Afendi, told Sakil on June 24, 2025, "We have taken the initiative to make the five Islamic parties float one candidate and one ballot box. That initiative is ongoing. The entire process has not been officially finalised yet." He had added, "We have formed a liaison committee. There has been no clear decision on the election process. There are differences of opinion on how we will unite, where we will all go together, whether we will join a large alliance. This is where we are."A number of things are not clear. According to the Dhaka Tribune's report, the Jamaat, which opposed the Liberation War in 1971, has not been included in this probable electoral compromise.Nor are the five parties ready to say definitively whether it will be part of it. But then the electoral impact of a successful alliance between the five Islamist parties and the Jamaat may not be earth-shaking. Even if one ignores the outcomes of the 2024, 2018 and 2014 elections which were allegedly rigged, the results of four preceding elections are revealing. The Jamaat won 18 of the 300 parliamentary seats and 12.13 per cent of the votes polled in 1991. The corresponding figures for the elections in 1996, 2001 and 2008 are three seats and 8.6 per cent, 17 seats and 4.28 per cent, and two seats and 4.70 per cent. It had an alliance with the Bangladesh Nationalist Party in 2001 and 2008. The figures for the Islami Oikya Jote were: one seat and 0.79 per cent in 1991, one seat and 1.09 per cent in 1996 and one seat and 0.68 per cent in 2001. It did not get a single seat in 2008 and received 0.15 per cent of the votes. Even if the Islamist parties do significantly better in the next elections, they can only hope to get a toehold as a junior partner in a coalition Government to be formed.The danger lies in their trying to impose their agenda through intimidation and violence, as the Jamaat had done when it was a part of a coalition Government with the BNP from 2001 to 2006. The question arises: what is the agenda of the Islamist parties? An AFP report published in the Dhaka Tribune of May 3, 2025, under the heading "Influential Islamists promise sharia as they ready for polls," quotes Muhammad Mamunul Haque, BKM's ameer, as saying, "We will implement sharia," and adding, "Everything will be guided by the Koran." A look at what Islamist parties and organisations are doing in Bangladesh now gives an idea of what will happen under their rule. The AFP report states, "Islamists have demanded an end to a swath of activities, including cultural events deemed "anti-Islamic" — from music to theatre festivals, women's football matches and kite-flying celebrations." A report by Mujib Mashal and Saif Hasnat, datelined April 1, 2025, and published in The New York Times, states, "As Bangladesh tries to rebuild its democracy and chart a new future for its 175 million people, a streak of Islamist extremism that had long lurked beneath the country's secular facade is bubbling to the surface." It added, "In interviews, representatives of several Islamist parties and organisations — some of which had previously been banned — made clear that they were working to push Bangladesh in a more fundamentalist direction, a shift that has been little noticed outside the country."Women's rights are among the main targets. Islamist fundamentalists have viciously attacked forward-looking recommendations of the Women Affairs Reforms Commission, such as recognising forced sex within marriage as rape under the criminal code and ensuring the labour rights and dignity of sex workers by amending the country's labour laws. A report bylined Tribune Report and published in the Dhaka Tribune of April 30, 2025, under the heading "Islamic parties reject proposals of the Women Reform Commission" quoted Mamunnul Haque, KM's secretary-general as saying, "We make a clear appeal: grant women their just rights. Do not push them into prostitution or turn mothers into symbols of disgrace." Dr Shafiqur Rahaman, Jamaat's ameer, said, "We reject the commission outright as it stands against the values and laws of Allah and the thoughts and beliefs of the nation."There is resistance from a section of the civil society and the media. An editorial in the Dhaka Tribune of February 22, 2025, stated, "Time and again, the interim Government has proven itself utterly incapable when it comes to reining in extremists who now feel emboldened to carry out their intolerant and regressive agendas — not only has the void in comprehensive law enforcement paved the way to a sharp rise in crime, but it now appears the threat of agitating extremists is also an element that must be dealt with." The same paper had said in another editorial on March 20, 2025, "While the overwhelming majority of Bangladesh still subscribes to communal harmony, the void in law enforcement has certainly resulted in fringe right-wing groups trying to make their presence known." It added, "The onus, then, lands squarely on the interim Government to call a spade a spade and brand such groups for what they are: Extremists." Six women, including three leaders of the National Citizen Committee sent, through their lawyer, a legal notice on May 5, 2025, demanding an explanation within seven days from the Hefazat for using abusive language against members of the Women Affairs Reform Commission.There have been civil society protests on a number of other issues as well. And the interim Government? If it has taken any action against Islamist fundamentalists for their relentless persecution of Hindus and the destruction of their temples, homes and businesses, it is of a special kind whose results are not visible.The same applies in the case of those disrupting sporting events and cultural performances. Rather, it is doing other things. According to a BSS report published on February 28, 2025, in the Dhaka Tribune under the heading "Khalid: Govt takes diverse initiatives to promote Islamic culture, values," the Religious Affairs Adviser, Dr AFM Khalid Hossain, said while speaking as a chief guest at an event in Dhaka, that the Government was undertaking various initiatives to promote

# Trump's Quest for a Nobel: A Deal Too Far?

Now, in a move that has sparked both disbelief and debate, US President Donald Trump is aggressively lobbying for the Nobel Peace Prize. But can a figure as polarising as Trump ever align with the Nobel's spirit?Alfred Nobel's will (1895) established the foundational principle of the prize "for the greatest benefit to humankind". Specifically, the famous will mandates the Nobel Peace Prize to be bestowed on someone who "shall have done the most or the best work for fraternity between nations, the abolition or reduction of standing armies and the holding and promotion of peace congresses".It is a tall ask, and it has therefore been given to achievers like Martin Luther King, Nelson Mandela, Kofi Annan etc., who have shaped the destiny of societies across the world.However, like all awards, it has had its share of questionable winners like Henry Kissinger (who oversaw US bombings in Laos and Cambodia, after the award), Menachem Begin (who was involved in activities like Irgun bombings), Abiy Ahmed (who subsequently participated in a brutal civil war) etc.Equally contentious has been the track record of certain denials of the Nobel Peace Prize to luminaries like Mahatma Gandhi (ostensibly owing to technicalities) or Eleanor Roosevelt — or even an odd case of Vietnamese Le Duc Tho, who refused to accept the Prize, as peace had not been established in Vietnam, conclusively.But all said and done, it remains the most coveted award that carries global heft and credibility, odd derelictions notwithstanding. Now there is a case of an individual making a brazen pitch for a Nobel Peace Prize for himself — i.e, American President




Donald Trump. His plea that he was a deserving candidate for "doing great things" has been met with incredulous guffaws — even support.Trump's conviction is based on the precedence of four previous Presidents of the USA — i.e, Theodore Roosevelt (for mediating the Treaty of Portsmouth between Russia and Japan), Woodrow Wilson (for ending World War I and founding of League of Nations), Jimmy Carter (for yeoman services in advancing democracy, human rights and global conflict resolutions, post-retirement), and Barack Obama (for promoting nuclear non-proliferation).This has emboldened Trump to re-posit the long-standing case (as he believes) of the Abraham Accords and summit diplomacy with Kim Jong-Un from his previous tenure, to what he believes has been a continuation of stellar performances in his second tenure. But he senses a bias in the Nobel Committee, as he expressed his frustration by saying, "No, I won't get a Nobel Peace Prize no matter what I do, including Russia/Ukraine, and Israel/Iran, whatever those outcomes may be, but the people know, and that's all that matters to me." He has unabashedly added ostensible mediation in the four-day India–Pakistan standoff to buttress his claim. But the truth is that none of the claims of having "mediated successfully" have proven to be sustainable or attributable to him personally. If anything, the motor-mouth has been a major global disruptor and hardly a beacon for "best work for fraternity between nations".Further, Trump's unilateral approach towards reneging on the crucial Iran Nuclear Deal, the UN Human Rights Council, or withdrawal from the Paris Climate Accord has had a dangerously destabilising impact across the board. Added to the questionable track record is the obvious falling short of the Nobel spirit when a nominee actively propagates and beseeches his fitment for the Prize. At the end of the day, the author (that too, ghostwritten) of The Art of the Deal, who thrives on his businessman's transactional nature, does not perhaps understand that the ethos and spirit of the Nobel Prize is holistic and does not preclude human rights, sufferings, and diminishments accompanying the so-called sovereign "Deals" and "Agreements" that Trump boasts of.The jury evaluating the suitability of a nominee like Trump cannot ignore his inglorious track record, including acts like separating migrant families, brutal handling of public protests, and his other incendiary comments. Trump is the first former US President convicted of a felony and is infamously called by monikers like "Insurrectionist-in-Chief", "The twice-impeached President", "Grifter-in-Chief" etc., and with that sort of polarising public perception — the only practical recourse left to someone like Trump is through coercive demands or threats to the Norwegian Nobel Committee itself!Towards the same, Trump has left no major pulpit or opportunity to stake a personal claim — however hankering, inelegant, and undignified it looks. Proposing his name for the Nobel are a bunch of extreme right-wing politicians and now joined in the "cause" by the Pakistani Field Marshal Asim Munir. The Nobel Committee is already under a lot of flak for its past choices, and therefore someone like Trump could be the death knell for the award.Peace laureates must be seen as inclusive leaders, champions of democracy and human rights per se, besides championing their specific cause or people. Whereas Trump has patently pooh-poohed legality, constitutionality, and ideals of democracy — besides peddling misinformation and polarisation as a means to divide and rule.When compared to a former awardee of the Nobel Peace Prize like the statesman Nelson Mandela, who stood for forgiveness, moral endurance, inclusivity, and social justice — the contrasting and jarring narrative à la Trump is about "Deals", deterrence, and personal achievements! There is a reason why Trump cannot be Gandhi (who didn't get the Prize), Mandela, or even Barack Obama (who has a lot to justify). The businessman struggles to comprehend that recognition cannot be bought — it has to be earned.

# Biofuel or No Biofuel? India's Hamletian Energy Dilemma

India stands at an energy crossroads. With rising global instability and climate pressures, embracing biofuels like biodiesel and Sustainable Aviation Fuel offers a path to energy security, economic resilience and environmental leadership in a post-fossil fuel futureTo be, or not to be." Shakespeare's Hamlet posed his existential question centuries ago, but in the 21st century, India faces a similar fateful choice: whether to persist with an oil economy chained to imported fossil fuels, or to boldly embrace biofuels — especially biodiesel and Sustainable Aviation Fuel (SAF) — as the foundation of a more resilient, self-reliant future. The decision is not academic. It will shape the nation's economic security, public health, strategic autonomy, and it's standing in a world buffeted by both geopolitical conflict and climate crisis. The importance of alternatives to fossil fuel has been recognised the world over, and even the international bodies are making coordinated efforts to promote biofuel development and adoption. The Paris Agreement — a global treaty for limiting global warming — does emphasise transitioning to biofuels, substituting reliance on fossil fuels. Brazil's RenovaBio programme provides for an increase in biofuel production and consumption. Similarly, the UN Renewable Energy Agency encourages international cooperation in promoting biofuel production and trade.India, being a signatory to the Paris Agreement, has been actively following the commitments to address the issue of global warming and defined five goals (Panchamrit) — announced by the Prime Minister at COP 26 in Glasgow. The larger goal is to achieve net zero emissions by 2070 through identified action points. It is heartening to know that we have already achieved one goal before the scheduled date (50 per cent energy requirement from renewable energy) of 2030. India has also integrated green energy with its developmental agenda. Initiatives such as the "PM Jivan" scheme and the promotion of "One Ped Ma Ke Naam" are unique and prove the country's commitments to a better and cleaner future for the new generation. Indian effort and strategy can serve as a model for other developing countries.Recent Government data shows that our energy needs of more than 50 per cent are being met from non-fossil fuel resources. In this, solar-based power generation is emerging as a key player and contributor. Historically, India has long depended on imported crude, with over 85 per cent of its oil coming from abroad. This economic reality ties India's fate to the 'petrodollar' system: global oil transactions conducted in US dollars, a system that not only enriches oil-exporting countries but reinforces US financial hegemony. The consequences — India's economy remains hostage to supply disruptions, OPEC+ cartel manoeuvring, and the price shocks as a result of geopolitical turmoil. The 2022-23 energy crunch triggered by the Russia-Ukraine conflict, which sent oil prices and inflation soaring, is only the most recent reminder that dependence on mineral oil can inflict swift and severe pain. The US Government's new move to impose 100 per cent duties on countries that are importing oil from Russia reflects the vulnerability of countries like India who import a substantial quantity from Russia to meet their domestic demands. One has to wait and watch to understand the real implication of such a condition on our economy and geopolitical relationships.But the true cost of fossil fuels goes far beyond the market price at the pump. Our continued reliance on oil exacts invisible but massive tolls — polluted air, oil spills, respiratory illnesses, and the staggering reach of climate change. Globally, the International Monetary Fund estimated fossil subsidies (including hidden health and environmental costs) at a staggering $7 trillion in 2023. Such externalities are never reflected in the price of petrol, but the public pays for them all the same — in hospital wards, in lost crops, in balance-of-payments crises.It is true that as compared to fossil fuels including coal, oil, and natural gas, biofuels are definitely superior alternatives to counter the emerging challenges of climate change and deal with the arm-twisting tactics by the fossil fuel lobby. In addition, there are other advantages offered by biofuels such as environmental friendliness, easy biodegradability, availability in abundance, renewable nature and sustainability, besides being price competitive.Biofuels generally include solid biofuels (solid biomass, biochar), liquid biofuels (bioethanol, biodiesel), and gaseous biofuels (e.g. biogas, biohydrogen). Biofuels, such as ethanol, biodiesel, and biogas, are produced from renewable organic materials, including crops, algae, agricultural residues, and waste.Countries across the globe are taking steps to promote the usage of biofuel. The European Union has proposed to achieve 14 per cent renewable energy in transport by the year 2030, with strict sustainability criteria for biofuels. Countries like Brazil and India are investing heavily in ethanol and biodiesel programmes to reduce dependence on fossil fuels. India announced a biofuel policy in 2018 which allows the production of ethanol from damaged wheat, sugarcane, rotten potatoes, corn etc. and provides incentives for biorefineries. Its focus is to promote biodiesel production from non-edible oil seeds, used cooking oil and short-duration crops. It has advanced the ethanol blending targets in petrol to 20 per cent by 2025-26.

Biofuel Pathway: Sovereignty, Security, and Circular Prosperity

This is where biodiesel and SAF offer a transformative alternative. Rather than importing crude, biofuels can be produced right here in India from waste and residues: used cooking oil, acid oil from vegetable oil processing, palm oil effluent, and a mountain of agricultural waste. Biofuels insulate India from global oil shocks while powering a new economy rooted in local jobs, clean technology, and rural prosperity. Waste to Wealth is the new slogan — offering immense opportunities for new entrepreneurs and other stakeholders involved in last-mile collection and segregation. Circular economy — promotes India's vision of 'AtmaNirbhar Bharat' and "Gram Swaraj" — thereby fulfilling the aspirations of millions living in rural India by offering employment opportunities at the local level.Consider the numbers: India discards more than 1.5 million tonnes of used cooking oil and acid oil each year, much of it dumped unchecked, clogging drains and polluting rivers — or worse, illegally recycled into food, threatening public health. Properly processed, that very waste becomes valuable fuel.A single 1-million-tonne-per-year biodiesel plant can generate up to 7,000 direct and indirect jobs, primarily in rural and waste

# Courts to shed delays, reduce vacations and embrace reform


With over 70 per cent of all court cases involving Government entities and millions of cases pending across the country, the Centre's recent move to reduce litigation is a welcome first stepThe Central Government's intention to reduce the volume of court cases should be warmly welcomed. After all, 70 per cent of cases in the courts of the country involve the Governments, whether at the Centre or in the States. On the other hand, speeding up the hearing of cases and the passing of judgments also need to be expedited. The amount of time spent on each matter too needs to be recorded.This is perhaps not being done, and if that is the case, it is certainly not published, as it may embarrass some of the judges as well as advocates. Adjournments are the main cause of delays, and delays are the bane of justice. They are often used as tactics to slow down or even snuff out the progress of the hearings. At times, they are sought because the leading advocate of one or the other side is busy in another case in another court —maybe even in another city.For the ensuing waste of the court's time, a repeat court fee of, say, 50 per cent of the initial amount should be charged to the side that seeks the adjournment. When the client is debited for this fee, he would learn a lesson not to engage an advocate who is so busy as to be distracted by several other cases. The freedom to appeal upwards, again and again, should be



reduced. Some matters which began in a small cases court in, say, Mumbai have reached the apex court. Normally, one appeal to each side may be permitted. In special circumstances, perhaps two could be considered.Before a hearing begins in a matter, the judge should, in consultation with both the advocates, decide how much time each of them would be given. If either side exceeds their limit, they should have to pay extra fees — rather like in a journey by a taxi. Why should the court waste its time merely because an advocate is slow to think or express themselves, or keeps repeating themselves? As a layman, I am surprised that the litigant has to begin by submitting, usually, a lengthy affidavit.On the night before the first hearing, the judge reads and digests all that has been stated in that affidavit. In the hearing, the advocate verbally explains to the judge and the opposing advocate what is written in the affidavit. Is this not a repetitive procedure? Surely, it can be cut down? Once, I happened to get a chance to read an opinion on a matter by a Kolkata advocate as well as a London lawyer. I was surprised to see that the UK draft was written in about 300 words while the Indian one was longer, at over a thousand words. For us Indians, writing in English has not been the soul of wit. Since a great deal of legal work is written, this becomes an important area of check. Incidentally, judgments or orders are not always brief or terse.And what about the working hours of the courts themselves — or, more accurately, the duration of the court machinery? While one does not wish to be uncharitable, their Lordships across the country's courts taking off for vacations has begun becoming the topic of much talk.In a country whose justice system is clogged with pending cases whose number runs into a few crores, such judicial holidays need a relook. It is important to bear in mind that these longish and regular vacations for judges and senior lawyers is a practice from the British days — a period when there was no air-conditioning. The summer of the Indian plains was simply unbearable for most judges, and long vacations in the hill stations of Simla, Darjeeling, Ooty, or the cold valley of Kashmir was understandable — but not in today's age, when technology has made it possible to overcome many challenges of nature.The present hours of work in the country's courtrooms too are not encouraging, as far as utilisation of both time and manpower are concerned. Most courts begin their proceedings at 10:30 or thereabouts and conclude at 16:30 — i.e., working for six hours, but effectively five, because there is an hour off for lunch. Saturdays and Sundays are not counted here.With overburdened judges and a mountain of cases piling up by the day, it is high time a shift system was introduced in the judiciary. There is no reason why courts cannot work in shifts, reducing the workload on the judges and advocates, plus ensuring more employment opportunities for many unemployed lawyers and other associated staff.There are many advocates in the country who stand to gain by such a measure in the form of making the law and thereby, the country's legal system — accessible to the lower rungs of society.The latter point is too obvious to bear iteration here. The then Chief Justice of India, Y K Sabharwal, had in 2006 not mooted the idea of courts needing to work in dual shifts in order to reduce the workload. The accessibility of justice to the common folk of the country has to become the topmost priority for judicial reforms in the country.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







## తస్మాత్ జాగ్రత్త! సెమీస్‌లో గెలవాలంటే అది మారాల్సిందే!: మాజీ క్రికెటర్



టీ20 ప్రపంచకప్ 2026 తుది దశకు చేరుకుంది. సెమీ ఫైనల్‌లో పటిష్టమైన ఇంగ్లండ్ జట్టుతో తలపడనున్న తరుణంలో టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ భారత జట్టును అప్రమత్తం చేశారు. టోర్నీ పొడుగునా భారత్ అద్భుతంగా ఆడినప్పటికీ.. సెమీస్ వంటి నాకౌట్ మ్యాచ్‌ల్లో చిన్న పొరపాట్లు కూడా భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టెక్నిక్, కీలక ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ సరళిపై ఇర్ఫాన్ పఠాన్ లోతైన విశ్లేషణ చేశారు.వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 10 పరుగులకే వెనుదిరగడం పట్ల ఇర్ఫాన్ పఠాన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభిషేక్ శర్మ బ్యాటింగ్ స్టైల్లో ఓ కీలక లోపాన్ని గమనించినట్లు ఆయన వెల్లడించారు. షాట్ ఆడే సమయంలో అభిషేక్ శర్మ తన వెనుక మోకాలిని ఎక్కువగా వంచుతున్నాడని.. దీనివల్ల అతని శరీర సమతుల్యత దెబ్బతిని వెనక్కి పడిపోతున్నాడని ఇర్ఫాన్ పఠాన్ వివరించారు. నాణ్యమైన బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే బ్యాటర్ బరువు ముందు కాలిపై ఉండాలని.. అప్పుడే షాట్‌లో పవర్, కంట్రోల్ ఉంటుందని ఆయన సూచించారు. జింబాబ్వేపై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత అభిషేక్ ఫామ్ కాస్త తగ్గడం సెమీస్‌కు ముందు ఆలోచించాల్సిన విషయమేనని పేర్కొన్నారు.ప్రస్తుతం టీమిండియా తరపున ఈ టోర్నీలో 231 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌కు కూడా ఇర్ఫాన్ పఠాన్ ఓ కీలక సలహా ఇచ్చారు. సూర్య ఆరంభంలో అద్భుతమైన షాట్లు ఆడుతున్నప్పటికీ.. వాటిని భారీ స్కోర్లుగా మార్చడంలో ఈ మధ్య విఫలమవుతున్నాడని పఠాన్ గుర్తు చేశారు. అమెరికాపై 84 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ తర్వాత సూర్య మళ్లీ ఆ స్థాయిలో మెరవలేదు. ఇంగ్లండ్ వంటి మేటి జట్లతో ఆడేటప్పుడు సూర్య క్రీజులో ఎక్కువ సమయం గడపడం జట్టుకు ఎంతో అవసరమని.. అతను కేవలం మెరుపులు మెరిపించడమే కాకుండా ఇన్నింగ్స్‌ను ఆఖరి వరకు నడిపించాలని పఠాన్ కోరారు.వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్ విజయం సాధించిన తీరును పఠాన్ ప్రశంసించారు. వెస్టిండీస్ బ్యాటర్లు 195 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా.. భారత్ వెనక్కు తగ్గలేదు. ఆరంభంలో ఓపెనర్లు నిరాశపరిచినప్పటికీ, సంజూ శాంసన్ తన అసాధారణ పోరాటంతో (97 నాటౌట్) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అతనికి తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా అండగా నిలిచారు. ఈ విజయం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపినప్పటికీ.. సెమీస్‌లో ఇంగ్లండ్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే టాపార్డర్ నుంచి బలమైన పునాది అవసరమని ఇర్ఫాన్ పఠాన్ తేల్చి చెప్పాడు.ఈ గురువారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ జట్లు సెమీఫైనల్‌లో తలపడనున్నాయి. వాంఖడే పిచ్ సాధారణంగా బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది, కాబట్టి ఇక్కడ భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌ను ఓడించాలంటే, పఠాన్ సూచించినట్లుగా అభిషేక్ శర్మ తన టెక్నిక్ సరిచేసుకోవడం, సూర్యకుమార్ తన ఫామ్‌ను నిలబెట్టుకోవడం చాలా కీలకం. సొంత గడ్డపై జరుగుతున్న ఈ పోరులో టీమిండియా ఫైనల్ చేరుతుందో లేదో వేచి చూడాలి.

## ఇది చిన్న మెదడు ఆలోచన!: పీసీబీపై అఫ్రిది ఫైర్!!

టీ20 ప్రపంచ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు ఘోర పరాజయం పాలైన నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా చిరకాల ప్రత్యర్థి భారత్ చేతిలో ఓడిపోవడాన్ని పీసీబీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీనికి బాధ్యులుగా చేస్తూ, జట్టులోని ప్రతి ఆటగాడికి రూ. 50 లక్షల చొప్పున జరిమానా విధించాలని పీసీబీ అంతర్గతంగా నిర్ణయించినట్లు వార్తలు వెలువడ్డాయి. అధికారిక ప్రకటన రాకముందే ఈ వార్త పాక్ క్రికెట్ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించింది. ఈ క్రమంలో ఆటగాళ్ల ప్రదర్శనపై ఆగ్రహంతో ఉన్న బోర్డు.. వారికి భారీ జరిమానాలు విధించడంపై ఆ దేశ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది తీవ్రస్థాయిలో మండిపడ్డారు.పీసీబీ నిర్ణయాన్ని షాహిద్ అఫ్రిది తీవ్రంగా వ్యతిరేకించారు. ఓ టీవీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న అఫ్రిది.. బోర్డు తీరును 'చిన్న మెదడు ఆలోచన'గా అభివర్ణించారు. ఆటగాళ్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేయడం వల్ల వారి ఆటతీరు ఎలా మెరుగుపడుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రదర్శన సరిగ్గా లేనప్పుడు ఆర్థిక పరమైన శిక్షలు వేయడం అర్థరహితమని, ఇది బోర్డు అసమర్థతను దాచిపెట్టుకోవడానికి చేసే ప్రయత్నమని ఆయన ఎద్దేవా చేశారు.కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా, విఫలమైన ఆటగాళ్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అఫ్రిది సూచించారు. సరిగ్గా ఆడని ఆటగాళ్లను వెంటనే జాతీయ జట్టు నుండి తప్పించి, తిరిగి ఫస్ట్ క్లాస్ (డొమెస్టిక్) క్రికెట్ ఆడాలని ఆదేశించాలని కోరారు. "గత రెండేళ్లుగా జట్టులో ఉండి కూడా ఎలాంటి ప్రభావం చూపని ఆటగాళ్లను కనీసం రెండేళ్ల పాటు జట్టుకు దూరంగా ఉంచాలి. అది అసలైన శిక్ష అవుతుంది. ఆటగాళ్లలో క్రమశిక్షణ, కసి పెరగాలే తప్ప, జరిమానాలు విధిస్తే ప్రయోజనం ఉండదు" అని ఆయన కుండబద్ధలు కొట్టారు.సల్మాన్ అలీ ఆఘా సారథ్యంలో బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు ఈ టోర్నీలో ఆరంభం నుంచే తడబడింది.

# నయనతార న్యూ స్ట్రాటజీ 'బోత్ ఆర్ నాట్ సేమ్'!



నందమూరి బాలకృష్ణ -అఖండ-లో -మీరు చదివింది చట్టం..మేం నమ్మేది ధర్మం బోత్ ఆర్ నాట్ సేమ్ అన్నట్టు లేడీ సూపర్ స్టార్ నయనతార కొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోంది. బాలకృష్ణ చెప్పిన డైలాగ్‌ని అక్షరాలా పాటిస్తూ అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్.. నా విషయంలో -బోత్ ఆర్ నాట్ సేమ్- అంటోంది నయన్. ఇంతకీ నయన్ ఫాలో అవుతున్న ఆ స్ట్రాటజీ ఏంటీ?..యావరేజ్ రేంజ్ ప్రొడక్షన్ హౌస్..భారీ ప్రొడక్షన్ హౌస్‌ల విషయంలో నయనతరాత ఏ స్ట్రాటజీని ఫాలో అవుతోంది. అసలు దీని వెనకున్న అసలు కథేంటన్నదే ఆసక్తిని రేకెత్తిస్తోంది.లేడీ సూపర్ స్టార్‌గా పేరు తెచ్చుకున్న నయనతార స్టార్ హీరోలకు ఏ మాత్రం స్థాయి క్రేజ్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్‌గా పాపులారిటీని దక్కించుకున్న నయన్ ఆ క్రేజ్‌కు తగ్గట్టే సినిమాలని ఎంచుకుంటోంది. లేడీ ఓరియెంటెడ్ సినిమాల్లో నటిస్తూనే అప్పుడప్పుడు స్టార్ హీరోలతో కలిసి భారీ ప్రాజెక్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తోంది. ఈ విషయంలోనే నయనతార తన పంథాను మార్చుకుని వ్యవహరిస్తోందనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.ప్రొడక్షన్ కంపనీ, భారీ స్పాన్ ఉన్న మూవీని బట్టి తన పారితోషికం విషయంలో మార్పులు చేస్తోందట. యావరేజ్ ప్రొడక్షన్ హౌస్ అయితే ఒక రేంజ్‌లో..అదే భారీ నిర్మాణ సంస్థ, సినిమా స్థాయిని బట్టి మరో రేంజ్‌లో పారితోషికం డిమాండ్ చేస్తూ నయనతార సరికొత్త స్ట్రాటజీని ఫాలో అవుతోందని తెలుస్తోంది. అయితే అన్ని సినిమాల విషయంలో ఈ పద్దతిని ఫాలో కావడం లేదని సినిమా స్థాయిని బట్టే పారితోషికంలో మార్పులు చేస్తోందని తెలిసింది. తెలుగులో ఈ ఏడాది సంక్రాంతి బరిలో నిలిచిన మెగాస్టార్ మూవీ -శివ శంకరవరప్రసాద్‌గారు.ఇందులో చిరకు జోడీగా నయన్ నటించడం తెలిసిందే. అంతేనా.. అందరిని షాక్‌కు గురి చేస్తూ ఈ మూవీ ప్రమోషనల్ వీడియోల్లోనూ నటించింది. ఈ సినిమా విషయంలో నయన్ అంతగా ఇన్వాల్వ్ కావడానికి కారణం పారితోషికం అని తెలిసింది. ఈ సినిమా కోసం నయన్ రూ.6 కోట్లు తీసుకుందట. అందులో భాగంగానే ప్రమోషనల్ కంటెంట్‌లోనూ కనిపించి అందరిని ఆశ్చర్యపరిచిందట. ఇక చిరు సినిమాకు రూ.6 కోట్లు తీసుకున్న నయనతార రాకింగ్ స్టార్ యష్ -టాక్సిక్-కు వచ్చేసరికి ప్లాన్ మార్చేసింది.సినిమా బడ్జెట్, యష్ కున్న మార్కెట్, సినిమా స్థాయిని బట్టి రూ.12 కోట్లు డిమాండ్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. నయనతార ఫాలో అవుతున్న ఈ కొత్త స్ట్రాటజీపై ఇప్పుడు కోలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే రాకింగ్ స్టార్ యష్‌తో కలిసి నయనతార నటించిన -టాక్సిక్- మార్చి 19న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇదే రోజు రణ్‌వీర్ సింగ్ -ధురంధర్ 2- కూడా రిలీజ్ అవుతుండటంతో రెండు సినిమాల్లో ఏది పై చేయి సాధిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## మామ్2.. ఖుషీకి అగ్నిపరీక్ష, లెగసీకి కొత్త అధ్యాయం

దాదాపు తొమ్మిదేళ్ల క్రితం రిలీజైన మామ్ మూవీ బాలీవుడ్‌లో భావోద్వేగ ప్రధాన చిత్రంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా శ్రీదేవి తన కెరీర్‌లో అత్యంత ప్రశంసలు అందుకున్న ప్రదర్శనగా ఈ సినిమా నిలిచింది. ఇప్పుడదే సినిమాకి సీక్వెల్ రూపంలో మామ్2 సెట్స్‌పైకి రావడంతో, ఫ్రాంచైజ్‌పై మళ్లీ ఆసక్తి పెరిగింది. అయితే ఈసారి ఫోకస్ పూర్తిగా కొత్త తరం వైపు మళ్లింది.మామ్2లో మెయిన్ లీడ్ గా శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కపూర్ కనిపించనుంది. ఇప్పటికే బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమెకు ఇది అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు. ఖుషీ గత సినిమా లవ్ యాపా రిలీజ్ టైమ్ లో ఆమె యాక్టింగ్ పై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. స్క్రీన్ ప్రెజెన్స్, ఎక్స్‌ప్రెషన్స్ విషయంలో ఇంకా ఇంప్రూవ్‌మెంట్ అవసరమని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో మామ్2 ఆమె కెరీర్‌కు నిజమైన టర్నింగ్ పాయింట్ అవుతుందా అన్న చర్చ మొదలైంది. భావోద్వేగంతో పాటు బలమైన న్యాయపరమైన కథనం ఉండే ఈ ఫ్రాంచైజ్‌లో ఆమె పెర్ఫార్మెన్స్ ఆడియన్స్ అంచనాలను అందుకోగలదా అన్నది ఆసక్తికరంగా మారింది.ఇదే సమయంలో నిర్మాతగా బోనీ కపూర్ తీసుకున్న నిర్ణయం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. తన భార్య కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన సినిమాకి సీక్వెల్ రూపొందించడం ఒకవైపు భావోద్వేగపూరిత నిర్ణయం అయితే, మరోవైపు వ్యూహాత్మక అడుగుగా కూడా చూడవచ్చు. మామ్ బ్రాండ్‌కు ఉన్న ఎమోషనల్ వాల్యూని కొనసాగిస్తూ, ఈ జెనరేషన్ హీరోయిన్ తో ఫ్రాంచైజ్‌ను విస్తరించాలనే ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం సీక్వెల్ మాత్రమే కాదు, ఒక లెగసీని కొత్త దిశలో నడిపించే ప్రయత్నం అని ఇండస్ట్రీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.అయితే, ఈ ప్రాజెక్ట్ ముందున్న అతిపెద్ద సవాలు పోలికల ఒత్తిడి. శ్రీదేవి లాంటి లెజెండరీ నటి చేసిన సినిమాను ఇప్పుడు వేరే వారు చేస్తున్నప్పుడు కంపేరిజన్ ఆటోమేటిక్ గా వస్తుంది. ఆమె సృష్టించిన ఎమోషనల్ ఎఫెక్ట్ ప్రేక్షకుల మదిలో ఇంకా సజీవంగానే ఉంది. అలాంటి నేపథ్యంలో ఖుషి నటనను అదే ప్రమాణాలతో కొలవడం సహజం. ఫ్రాంచైజ్‌కు ఉన్న వారసత్వం ఒకవైపు బలం అయితే, మరోవైపు అదే అంచనాల భారంగా మారే అవకాశమూ ఉంది.కాబట్టి మామ్2 సక్సెస్ కేవలం గత జ్ఞాపకాలపై ఆధారపడదు. కథనం బలం, దర్శకత్వ దృష్టి, ముఖ్యంగా ఖుషి ప్రదర్శన.. ఈ మూడు అంశాలపై ఫలితం ఆధారపడనుంది. లెగసీని గౌరవిస్తూ, కొత్త అధ్యాయాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగితేనే ఈ సీక్వెల్ నిజమైన అర్థంలో సక్సెస్‌గా నిలుస్తుంది. లేదంటే, ఇది కేవలం ఎమోషనల్ ఎక్స్‌పెరిమెంట్‌గానే మిగిలిపోవచ్చు.




## హీరోయిన్లు రైటర్లు అవుతోన్న వేళ!



వెండి తెరపై హీరోయిన్లు మాత్రమే కాదు. అవసరం మేర కలం పట్టి రచయితలు అయిన నటీమణులు కొందరున్నారు. భానుమతీ రామకృష్ణ తెలుగు సినిమా చరిత్రలో బహుముఖ ప్రజ్ఞాశాలి. భానుమతి కేవలం హీరోయిన్ మాత్రమే కాదు.. రచయిత్రి గాను సేవలందించారు. తన ఆత్మకథ 'నాలో నేను' తో పాటు అనేక కథలు, పాటలు రాశారు. ఆమె రాసిన 'అత్తగారి కథలు' అప్పట్లో ఎంతో ప్రసిద్ధి. బాలీవుడ్ చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించారు హనీ ఇరానీ. అటుపై హీరోయిన్ గా, అనంతరం ఇండియాలోనే టాప్ స్క్రీన్ రైటర్లలో ఒకరిగా ఎదిగారు.'లమ్హే', 'ఐనా', 'డర్', 'కహో నా ప్యార్ హై', 'క్రిష్' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలకు కథలు అందించారు. ప్రస్తుత కాలంలో అత్యంత ప్రతిభావంతురాలైన నటి కొంకణా సేన్. 'ఏ డెత్ ఇన్ ద గంజ్' సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించారు. సౌత్ లో ఒకప్పుడు టాప్ హీరోయిన్ గా కొనసాగిన సుహాసిని మణిరత్నం కూడా రచయిత్రిగా ముద్ర వేసారు. 'తిరుడా తిరుడా', 'ఇద్దరు' సినిమాలకు డైలాగ్స్ రాయడంలో సహకరించారు. బాలీవుడ్ హీరోయిన్ కంగన రనౌత్ కూడా రైటర్ గా, దర్శకురాలిగా రాణిస్తోన్న సంగతి తెలిసిందే. కల్కి కోచ్లిన్ వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్ మాత్రమే కాదు రచయిత్రిగా కూడా గుర్తింపు పొందారు.'ద గర్ల్ ఇన్ ఎల్లో బూట్స్' సినిమాకు కో-రైటర్‌గా పని చేశారు. వీరి బాటలోనే నవతరం నటీమణులు కెరీర్ ని నిర్దేశించుకుని ప్రయాణం ముందుకు సాగిస్తున్నారు. కీర్తి సురేష్ ఇప్పటికే సౌత్ లో ఎన్నో సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. అంతేనా కెప్టెన్ కుర్చీ ఎక్కడానికి అమ్మడు సిద్దమవుతుంది. ఈ క్రమంలో సొంత కథలు రాయడం మొదలు పెట్టింది. సరైన కథ సిద్దమైన తర్వాత దర్శకురాలిగానూ మారడానికి రెడీ అవుతోంది. అలాగే సమంత సొంతంగా నిర్మాణ సంస్థను స్థాపించిన సంగతి తెలిసిందే.దీనిలో భాగంగా డైరెక్షన్ , రైటింగ్ టీమ్తో ఎన్నో స్క్రిప్ట్ డిస్కషన్స్ లో పాల్గొంటుంది. అవసరమైన సూచనలు, సలహాలు క్రియేటివ్ గా అందించే ప్రయత్నం చేస్తుంది. తాను కూడా సొంతంగా కథలు రాసే ఆలోచనలో ఉంది. మల్టీ ట్యాలెంటెడ్ బ్యూటీ శ్రుతి హాసన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. నటిగా, గాయనిగా, మ్యూజిషియన్ గా సత్తా చాటుతుంది. అవసరం మేర సాహితి వేత్తగానూ మారిపోతుంది. ఇందులో మరింత ప్రొఫెషనల్ కావాలను కుంటుంది.డాడ్ కమల్ హాసన్ తరహాలో స్క్రిప్ట్ లు కూడా రాయాల నుకుంటోంది. వరలక్ష్మి శరత్ కుమార్ ఇప్పటికే నటిగా సత్తా చాటింది. 'సరస్వతి' సినిమాతో దర్శకురాలిగానూ ఎంట్రీ ఇస్తుంది. సక్సెస్ అయిందంటే? కెప్టెన్ కుర్చీని కంటున్యూ చేసే అవకాశాలున్నాయి. అలాగే మలయాళం బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ రైటర్ గా మారే ఆలోచనలో ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM